ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 10, సెప్టెంబర్ 2023 16 పేజీలు




## చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

రాజకీయ కక్షతో ఆయన పట్ల దుర్మార్గంగా వ్యవహరించారు

అసత్యాలతో చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారు

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2వ పేజీలో...

## ఏజెన్సీలో..ఎన్ఐఏ సోదాలు




ఉంజుపల్లి, దేవానగరం, పామేడులో తనిఖీలు

పలు కీలక పత్రాలు, డ్రోన్ కెమెరాలు, జిలెటిన్‌స్టిక్స్, దేశవాళి తుపాకులు స్వాధీనం..?

8 ప్రాంతాలలో సోదాలు..

12 మందిపై కేసు నమోదైనట్లు సమాచారం

2వ పేజీలో...

చర్ల, ప్రభాతవార్త :

నేషనల్ ఇన్వెస్టిగేషన్ అథారిటీ (ఎన్ఐఏ) దర్యాప్తు సంస్థ చర్ల మండలంలో పలు చోట్ల సోదాలు నిర్వహించింది. వివరాలలోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో శనివారం ఎన్ఐఏ అధికారులు స్థానిక పోలీసు స్టేషన్‌తో పాటు మండల పరిధిలోని ఉంజుపల్లి, దేవానగరం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని పామేడులో సోదాలు నిర్వహించారు. గత జూన్ నెలలో మావోయిస్టులకు సానుభూతిపరులుగా పనిచేస్తూ డ్రోన్ కెమెరాలను, పేలుడుకు ఉపయోగించే జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రికల్ పరికరాలను, దేశవాళి తుపాకులు వంటివి సరఫరా చేస్తూ చర్ల పోలీసులకు చిక్కారు. ఇటు మావోయిస్టులకు సహకరిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. వీరిలో ప్రధాన ముద్దాయి అయిన మల్లికార్జున్ బెయిల్‌పై ఇటీవల విడుదలయ్యారు. ఈ కేసు నిషేధిత సీపీఐ మావోయిస్టులకు

9లో...



## అభివృద్ధి, సంక్షేమమే.. ధ్యేయం

పినపాక ఎమ్మెల్యే బుల్లెట్ మాదిరిగా ఉన్నారు

పనిచేసే ఎమ్మెల్యే దొరకడం అదృష్టం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ

పెద్దఎత్తున నిధులు సాధించాం

మూడు నెలలు సైనికుల్లా పనిచేయాలి

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09ః

అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి కార్యకర్తా రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 నియోజకవర్గాలు గెలిపించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలో విస్తృతంగా పర్యటించి రూ. 30 కోట్ల అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి



2వ పేజీలో...

## తలకిందులైనట్లేనా?

నిలిచిన ఎన్నికల ప్రచారం

అధికారికంగానే అందిన ఆదేశాలు

జమిలి వార్తల నేపథ్యంలో గందరగోళం

మహిళా రిజర్వేషన్ తలరాతలు మార్చేనా



2లో..

అశ్వారావుపేట-ప్రభాతవార్త

నిన్న మొన్నటి దాకా అధికార బిఆర్ఎస్‌తో పాటు, అన్ని రాజకీయ పార్టీల్లోనూ ఎన్నికల హడావిడి ఎంత ముమ్మరంగా సాగిందో అందరం చూశాం. పాలకపక్షమైతే సాదరణ ఖర్చులకి అడ్వాన్సుగా కొంత నగదుని సిట్టింగ్‌లకు ఇచ్చినట్లు వార్తలొచ్చాయి. ర్యాలీలు, సమీక్షలు, సంక్షేమపథకాల మంజూరీలకు సంబంధించి కసరత్తులు, ఇలా ఎంఎల్ఎలు తమతమ సిగ్మెంట్లలో ఎలక్షన్ కాక పుట్టించారు. కానీ ఇంతలోనే ఇంజన్ చల్లబడింది. ఎన్నికల ఖర్చుని ఆపేసి దూకుడు తగ్గించమని అధిష్ఠానం నుంచే సూచనలు అందినట్లు కొన్ని ప్రధాన పత్రికల్లో వార్తలు వెలువడ్డాయి. దీంతో ఓ వారంపాటు హడావిడి చేసిన బిఆర్స్ వారు ఉన్నట్టుండి అంతా సర్దేశారు. కాంగ్రెస్ పార్టీ అయితే



## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా సత్యప్రసాద్

ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బి.సత్యప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సత్యప్రసాద్, ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా శనివారం ఆయన నూతన కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.



16వ పేజీలో...

## ఓటు నమోదు, తొలగింపునకు ఈ నెల 19లోపు దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్

## కలహాలు లేని సమాజమే నిజమైన అభివృద్ధికి దృశ్యరూపం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి




8వ పేజీలో...

## ఏజెన్సీలో "ఎన్ఐఏ" సోదాలు

### (మొదటి పేజీ తరువాయి..)

సంబంధించిన కీలక సమాచారంతో కూడుకున్నది కావడంతో నేషనల్ ఇన్వెస్టిగేషన్ అథారిటీ (ఎన్ఐఏ) సంస్థకు అప్పగించారు. ఇట్టి కేసును గత ఆగష్టు నెలలో నమోదు చేసిన ఎన్ఐఏ సంస్థ క్షేత్రస్థాయిలో కీలక సమాచారం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల మండలంలో ఉంజుపల్లి, దేవానగరం, వరంగల్ జిల్లాలోను, ఛత్తీసగఢ్ రాష్ట్రంలోని బీజూపూర్ జిల్లా పామేడు గ్రామంలో క్షేత్రస్థాయిలో 8 చోట్ల పర్యటించి 12 మందిపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ముందుగా చర్ల మండలంలోని స్థానిక పోలీసు స్టేషన్‌కు చేరుకుని సోదాలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లుగా గతంలో కేసు నమోదు అయిన ఉంజుపల్లి, దేవానగరం,పామేడు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సోదాలు నిర్వహించి అనేక కీలక డాక్యుమెంట్‌లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా దేశవాళీ తుపాకులను, డ్రోన్ కెమెరాలను, ప్రేలుడు సామాగ్రిని మావోయిస్టులకు అందజేసి సహకరిస్తున్నట్లుగా నిర్ధారణ చేసుకుని ఉంజుపల్లికి చెందిన మల్లికార్జున్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా నిషేధిత సీపీఐ(మావోయిస్టు) పార్టీల్లో నూతన చేరికలకు సహకరిస్తున్నారని అభియోగం కూడా ఈ కేసులో ప్రధాన అంశంగా ఉన్నట్లు సమాచారం. భద్రాచలం ఏఎస్పీ ప్రాంతంలో ఎన్ఐఏ అధికారుల సోదాలపై ఏజెన్సీ ప్రాంత వాసులు ఉలిక్కి పడ్డారు. ఎప్పుడు ఏ సంఘటన జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నట్లు ఏజెన్సీ ప్రాంత ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ పర్యటనల నేపథ్యంలో ప్రతక్ష్యంగాను, పరోక్షంగాను, మావోలతో సంబంధాలు ఉన్న వ్యక్తులు, మావోల హిట్ లిస్టులో ఉన్న ప్రజాప్రతినిధులు మైదాన ప్రాంతాలకు తరలివెళ్తున్నట్లు సమాచారం.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### (మొదటి పేజీ తరువాయి..)

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో బుల్లెట్ లాంటి ఎమ్మెల్యే ఉన్నారని, పని చేసే ఎమ్మెల్యే దొరకడం అదృష్టమని అన్నారు. పినపాక నియోజకవర్గంలో బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగిందని, ప్రజల గుండెల్లో చొచ్చుకుపోయి ఉండే ఎమ్మెల్యే రేగాను మళ్లీ గెలిపించుకోవాలన్నారు. తన సమయం మొత్తం కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేస్తాడని, నాకు వ్యక్తిగతంగా బాగాతెలుసని, సెక్రటేరియట్‌లో చూస్తూనే ఉంటానన్నారు. గతంలో పనచేసిన ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాల్లా ఉన్నారని, ఇప్పుడు ఎమ్మెల్యే రేగా అభివృద్ధి కోసం పోటీపడి పనిచేస్తున్నారన్నారు. కరోన, వరదల వంటి ఆపదల కాలంలో ప్రజలకు ట్రస్టు, పార్టీ ద్వారా అన్నిరకాలుగా ప్రజలను ఆదుకున్నారని అన్నారు. ఆర్టీసీ నూతన బస్టాండు నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఎస్డీఎఫ్ నిధుల నుంచి రూ.5కోట్లు వెచ్చించడం మంచి విషయమని, ప్రజారవాణా ప్రజల ఆస్తి అన్నారు. పౌరసేవల కోసం, మణుగూరు అభివృద్ధి కోసం రూ.25కోట్లు కేటాయించడం వారికే సాధ్యమైందన్నారు. దండాలు పెట్టుకుంటూ, తలలు నిమురుకుంటూ, మెడలు వంకరపెట్టి కౌగిలించుకుంటే జరుగుతుందా అభివృద్ధి అన్నారు. నిధుల వేటకోసం రేగా కాంతారావు నిత్యం తిరుగుతారని, అలాంటి మంచి ఎమ్మెల్యే ఉండడం మీ అదృష్టమన్నారు. ఇలాంటి వారిని గెలిపించుకొని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలన్నారు. కాంగ్రెస్‌పార్టీలో ఏ కార్యకర్తకు బ్యాటరీకి చార్జింగే ఉండదని, అది ఏనాడో ఎప్పుడో తుప్పుపట్టి పోయింది. మళ్లీ పనిచేయదన్నారు. కరోనా సమయంలో మీరేంచేసారో చెప్పాలన్నారు. గుండెలమీద చెయ్యివేసుకొని చెప్తాం మేం పనిచేసామని, బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని అన్నారు. తమకు తోచిన రీతిలో బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా పనిచేసారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాదాపు 16వేల మందికి పోడు భూముల పట్టాలిచ్చినం, కేసీఆర్ ఇచ్చారని అన్నారు. కొన్నేళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ ఏంచేసింది, మీరేం చేసారో చెప్పాలన్నారు. గోదావరి వరదలొచ్చాయి ప్రజల ప్రాణాలు ఒక్క ప్రాణమంటే ఒక్క ప్రాణం కూడా పోకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నామన్నారు. గోదావరికి అటువైపు నేను, ఇటువైపు రేగా కాంతారావు వరదల్లో పనిచేసాం, మీరేం చేసారు. ఎక్కడ నిద్రపోయారో చెప్పాలన్నారు. అలాంటివారిని మనం గెలిపించుకోవాలా, మనకు పనిచేసే వారినే మనం గెలపించుకోవాలన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా రైతాంగం కోసం, ప్రజల కోసం రూ.13వేలకోట్ల నిధులతో సీతారామ ప్రాజెక్టును తీసుకువచ్చి లక్ష ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ప్రాజెక్టులు తెచ్చారన్నారు. కొత్తగూడెం జిల్లాలో 5సీట్లు, ఖమ్మం జిల్లాలో 5సీట్లు గెలిపించుకొని సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని, ఈసారి బీఆర్ఎస్‌పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. 3వసారి మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆరే ఆవుతారన్నారు. అనంతరం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో పినపాక నియోజకవర్గ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు సాధించామని, అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలన్నారు. ఎన్నికల సమయం ఆసన్నమైందని, ప్రతీకార్యకర్త పార్టీ గెలుపుకోసం పనిచేయాలన్నారు. మూడునెలలు కష్టపడి సైనికుల్లా పనిచేస్తే 30ఏండ్ల రాజకీయ భవిష్యత్తు ముందు ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు గుంటనక్కల్లా వ్యవహరిస్తూ అబద్దాలు, అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టాలన్నారు. తొలుత బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సమావేశంలో భద్రాచలం బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జడ్పీ వైస్‌చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జిల్లా రైతుసమన్వయ సమితి అధ్యక్షులు వెంకటరెడ్డి, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, కీసర శ్రీనివాసరెడ్డి, వెంకట్‌రెడ్డి, నవీన్‌బాబు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పురపాలక సంఘంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.6 కోట్ల మంజూరు

### శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** పట్టణ అభివృద్ధిలో భాగంగా యాదగిరిగుట్ట పురపాలక సంఘానికి టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.2.6కోట్లతో నిధులు మంజూరు కావడంతో ఆ నిధులతో పట్టణంలోని 1వ వార్డు నుండి 12వ వార్డులలో సీసీ రోడ్లు టీయూఎఫ్ఐడీసీ నిధుల వెచ్చించి వేయుచున్న రోడ్లకు ప్రభుత్వ విఫ్ మరియు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి చేతులమీదుగా, యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్‌రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మెడబోయిన కాటంరాజ్ యాదవ్, వార్డు కౌన్సిలర్‌లు, గౌళీకర్, అరుణ్‌రాజేష్, బూడిద సురేందర్, సీసా విజయలక్ష్మి కృష్ణగౌడ్, ముక్కార్ల మల్లేష్‌యాదవ్, దండబోయిన అనిల్‌యాదవ్, ఆవుల మమతసాయి యాదవ్, తాళ్ళపల్లి నాగరాజుగుప్త, బిట్టు హరీష్, బబ్బురి శ్రీధర్, కో.ఆప్షన్ సభ్యులు పేరాబోయిన పెంటయ్య, సయ్యద్‌భాభా, గొర్ల పద్మ, ఎం.డీ.రిజ్వానాయాకుబ్, మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, గడ్డమీది



రవీందర్‌గౌడ్, పట్టణ పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్ ,కసావు శ్రీనివాస్‌గౌడ్, పపట్ల నరహారి, పెరబోయిన సత్యం, షిక శ్రీనివాస్, ముఃఖర్ల సతీష్, గుండ్లపాల్లి లింగం, కతేకర్ పవన్, కళ్ళెం స్వాతి సంపత్, గడ్డం చంద్రం, లకన్, గంజి సూర్యనారాయణ, నర్సిరెడ్డి, ప్రవీణ్, నరేష్, ఉదయ్, జమల్, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన గట్టు తేజస్వి నిఖిల్



**తుర్కపల్లి ప్రభాతఎర్త:** తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు, గుడ్ టైం బిల్డర్స్ ఫౌండర్ డైరెక్టర్ గట్టు తేజస్వి నిఖిల్ శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పట్రాన్ హోదాలో రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ప్రెసిడెంట్ అయినటువంటి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ్ సై సౌందర్ రాజన్‌ను ఆమె అధికార నివాసం అయినటువంటి రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

## తల్లకిందులైనట్లేనా ?

### (మొదటి పేజీ తరువాయి..)

అబ్యర్ధుల ఎంపిక ప్రక్రియని వాయిదా వేసేసింది. ఇప్పట్లో ఈ కార్యక్రమం ఉండదని శ్రేణులకు సూచన ప్రాయంగా చెప్పేసింది. ఇంతలోనే ఇదంతా ఎందుకు జరిగిందో, ప్రదాన రాజకీయ పార్టీలు ఈ నిర్ణయాన్ని ఎందుకు తీసుకున్నాయో.,ఒకవిధంగా బహిరంగ రహస్యమే. జమిలి ఎన్నికల నిర్వహణకు కేంద్ర సమాయత్తమవుతున్నదనే వార్తల నేపధ్యంలో, తొందర పడరాదనుకున్నారు. ఐతే ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం ఏమంటే.,కేంద్ర మంత్రులు కొందరు "జమిలి" ఇప్పట్లో ఉండదని చెబుతున్నప్పటికీ.,కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి చేసిన తాజా వ్యాఖ్య అనుమానాలకు తావిస్తున్నది. ఏదేని అసెంబ్లీ కాలపరిమితి ఆరు మాసాలు మాత్రమే ఉన్న స్థితిలో.,అక్కడ ముందస్తు ఎన్నికలను పెట్టే అధికారం తమకున్నదని ఆయన పేర్కొన్నారు. ఇదే అందరిలో అనుమానాన్ని రేకెత్తిస్తున్నది. ఈ క్రమంలోనే బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు జాగ్రత్త పడ్డాయి. తొందరపడి ఎన్నికల ప్రచారాన్ని మొదలెడితే, డిశెంబర్‌లో జరగాల్సిన తెలంగాణా ఎన్నికలు ఒకవేళ ఇంకా ఆలస్యమైతే, ఖర్చుని తట్టుకోవడం కష్టమని వారు భావిస్తున్నారు. అందువల్ల సైలెంట్ అయిపోయారంతా. ఇదిలా ఉంటే.,మోడీ సర్కార్ మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో చూపిస్తున్న శ్రద్ధ కూడా, దేశవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల మీద తీవ్ర ప్రభావం చూపనున్నది. ఈ బృహత్తర కార్యాన్ని సాకారం చేసుకుని, మహిళల మద్దతు పొందిన తరువాతనే జాతీయ ఎన్నికలకు వెళ్ళాలనే తలంపు బిజెపి సర్కార్‌లో స్పష్టంగా కనిపిస్తున్నందున, ఇది కేవలం నెలల వ్యవధిలోనే చట్టంగా జాతికి అందబోతున్నట్లు ప్రచారం జరుగుతున్న వేళ, ఇదే అందుబాటులోకి వస్తే ఇప్పుడున్న ఏ అసెంబ్లీ నియోజకవర్గం మహిళలకు రిజర్వ్ అవుతుందో కూడా ఎవ్వరూ చెప్పలేరు. ఉదాహరణకు ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలుంటే, ఇందులో గరిష్ఠంగా 3 సీట్లను మహిళలకు అనివార్యంగా ఇవ్వాల్సి వస్తే, ఆ మూడు ఎక్కిడివి అవుతాయో కూడా అర్ధంకాదు. అలాంటి పరిస్థితుల్లో నాయకుల ప్రస్తుత ఊహలన్నీ తల్లకిందులవుతాయి. ఫలానా సీట్లో ఫలానా వారు కాంగ్రెస్ అబ్యర్థి-ఫలానా వారు బిఆర్ఎస్ అబ్యర్థి అని చెప్పుకోవడానికి అవకాశం లేకుండా పోతుంది. మేధావి వర్గాల్లో ఇప్పుడు జోరుగా సాగుతున్న చర్చ ఇది.

## చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

ఖమ్మం, ప్రభాతవార్త

ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుపై మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. అరెస్ట్ అప్రజాస్వామికమని అన్నారు. రాజకీయ కక్షతోనే ఆయన పట్ల దుర్మార్గంగా వ్యహరించారని తెలిపారు. అసత్యాలతో చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు.

## ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని తాతగుడి సెంటర్ నందు గల గ్రంథాలయంలో శనివారం ఘనంగా ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను నిర్వహించారు. గ్రంధాలయం చైర్మన్ వామిడి పుల్లారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘ సేవకులు బిర్రు సుధాకర్ కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ మాండలిక నిలువెత్తు నిదర్శనం కాళోజీ అని కొనాయాడారు. తెలంగాణ యాషా భాషా నేటికి అత్యంత ప్రాముఖ్యత సంతరించుకోవడంలో కాళోజీ కృషి యనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జానీ, ప్రకాష్. సురేంద్ర, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాకు 1000 మెట్రిక్ టన్నుల యూరియా

ప్రభాతవార్త, సూర్యాపేట :

రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. యూరియా కొరత విషయం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు కలెక్టర్ తెలిపారు. స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి తక్షణమే జిల్లాకు 1000 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. త్వరలో జిల్లాకు యూరియా చేరుతుందని, కొరత ఉన్న మండలాల్లో అవసరాన్ని బట్టి యూరియా సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఇబ్బందులు పడాల్సిన పనిలేదని కలెక్టర్ పేర్కొన్నారు.

# 15కు పోడు రగడ వాయిదా- రెవెన్యూ జోక్యంతో వాయిదా

**భారీగా మొహరించిన అటవీశాఖాధికారులు**

## వెనుకంజ వేయని గిరిజనులు

*దమ్మపేటరూరల్, ప్రభాతవార్త :*

శుక్రవారం వెలుగు చూసిన పోడుభూముల రగడ శనివారం కూడా ఇరు వర్గాల మధ్యన తారాస్థాయికి చేరుకుంది. ఉదయం 9 గంటలకే అటవీశాఖాధికారులు సంఘటనా ప్రాంతానికి చేరుకోగా అప్పటికే వివిద గ్రామాల గిరిజనులు అక్కడికి మళ్ళీ చేరుకున్నారు. ఈ సారి అధికారుల సంఖ్య భారీగా ఉండటంతో గిరిజనులు తమ పోడు పోరును మాటల యుద్ధంతో ప్రారంభించారు. ఫారెస్ట్ అధికారులు తమకు హక్కులున్నాయని, గిరిజనులు తమకే హక్కులు ఉన్నాయంటూ సూక్ష్మ వాగ్వివాదం నడుమ గ్రామ పెద్దల సమక్షంలో చర్చలు జరిగాయి. గిరిజనుల కోరిక మేరకు భూదాన్ భూములు కాకపోతే ఫారెస్ట్ వారికి అప్పగిస్తామని, లేనిఎడల గిరిజనులకు అప్పగించడానికి అధికారులు సిద్దమేనా ...? అంటూ సవాలు విసిరారు. రెవిన్యూ శాఖద్వారా జాయింట్ సర్వే జరిపించాలని గిరిజనులు



పట్టుబట్టారు. దీంతో రెవిన్యూ శాఖ రంగంలోకి దిగింది. అక్కడికి చేరుకున్న ఆర్ఐ ఈ నెల 15 వ తేదీ వరకు ఈ భూమిని సర్వే జరిపిస్తామని తెలపడంతో గిరిజనులు సర్దుమణిగారు. ఒక వేళ అప్పటికి కూడా సర్వే జరపని పక్షంలో వెనక్కి తగ్గేదేలేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు నాగుపల్లి, లింగాలపల్లి, నల్లివారిగూడెం, తదితర ప్రాంతాలలోని గిరిజనులకు ప్రభుత్వం పోడు పట్టాలు అందజేయలేదని, అందుకే తాము పోడు పోరు చేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ వివాదం కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు ఎవరూ తమగోడు పట్టించుకోవడం లేదని ఆవేధన చెందారు. దాదాపుగా 300 కుటుంబాల గిరిజన తెగలు నాయకపోడు, ఆదివాసీలు, లంబాడ తెగలకు చెందిన భూమిలేని నిరుపేదలందరం కలిసి ఈ పోడు సాగు చేసుకుంటున్నామని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించి పోడుభూముల పై హక్కు పత్రాలు కల్పించి గిరిజనులను ఆదుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ కలల రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

*మధిర,సెప్టెంబర్9ప్రభాతవార్త*

అన్నివర్గాల ప్రజలకు సంక్షేమాన్ని, దేశాభివృద్ధిని అందించిన కాంగ్రెస్‌పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షుడు అద్దంకిరవికుమార్ అన్నారు. 13డివిజన్ అధ్యక్షుడు రబ్బాని అధ్యక్షతన బూత్‌స్థాయి సమావేశంలో పాల్గొన్న అద్దంకి,దుంపావెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ దేశానికి మాజీ ప్రధాని ఇందిరమ్మ నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం సంక్షేమాన్ని అందించిందన్నారు. రాష్ట్రంలో,దేశంలో ప్రజాస్వామ్యవిలువలకు తిలోదకాలిస్తూ నియంత పాలనను కొనసాగిస్తున్నారన్నారు. పార్టీ డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా రైతురుణమాఫీ 2లక్షలు, పెన్షన్ రూ.4వేలు, రూ.5వందలకే గ్యాస్,



రెండులక్షల ఉద్యోగాల భర్తీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.6లక్షలు మంజూరు వంటి పథకాలను అమలుచేసేందుకు సిద్దంగా ప్రజల్లోకి వెళ్ళడం జరుగుతున్నదన్నారు. రాహూల్‌గాంధి ఇచ్చిన నినాదాన్ని డిక్లరేషన్ అంశాలను ప్రజలకు వివరించడం ద్వారా రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని కోరారు. షేక్‌జహంగీర్,పగిడిపల్లిడేవిడ్, షేక్‌నూర్‌వహ్మద్,బాబర్‌ఖాన్,షన్ను,పత్తిపాటిరాము,గౌసుద్దీన్‌లతో పాటు పలువురున్నారు.

# టీపీసీసీ సమావేశానికి తరలివెళ్లిన కాంగ్రెస్ నేతలు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జగనున్న దృష్ట్యా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జిల్లా మరియు మండల స్థాయి నాయకులను చైతన్యవంతుల్ని చేయడానికి నడుం బిగించింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పిలుపు మేరకు శనివారం హైదరాబాదులో నిర్వహించిన జిల్లా, బ్లాక్ మరియు మండల అధ్యక్షుల శిక్షణా శిబిరానికి నియోజకవర్గం నుండి శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోళ్ల అప్పారావు, సత్తుపల్లి మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, కొర్రపాటి సాల్మన్ రాజు, కల్లూరు, తల్లాడ,వేంసూరు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద బోయిన దుర్గా ప్రసాద్, కాపా సుధాకర్, కాసర చంద్రశేఖర్‌రెడ్డిలు శనివారం హైదరాబాదు



తరలివెళ్లారు. వీరందరికీ త్వరలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధుల విజయం కోసం వ్యూహాత్మకంగా వ్యవహరించాలని ఏఐసీసీ సీనియర్ నాయకులు కొప్పుల రాజు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, టిపిసిసి ఇంచార్జి మాణిక్‌రావు టాక్రే , సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాజి మంత్రి సంభాని చంద్రశేఖర్‌రావు ఈ శిక్షణా శిబిరానికి హాజరైన కాంగ్రెస్ నేతలకు దిశా నిర్దేశం చేశారు.

## సత్తుపల్లిని జిల్లాగా ప్రకటించాలని విద్యార్థి జేఏసీ నిరసన

*సత్తుపల్లి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిని జిల్లాగా ప్రకటించాలని సత్తుపల్లి జిల్లా సాధన విద్యార్థి జేఏసీ కన్వీనర్ జొన్నగడ్డ రాజు ఆధ్వర్యంలో బీఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన చేపట్టారు. సత్తుపల్లి కంటే చిన్న చిన్న ప్రాంతాలు కూడా జిల్లాగా ప్రకటించారు కానీ, అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న సత్తుపల్లి మాత్రం జిల్లా చేయకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. సత్తుపల్లిని జిల్లాగా ప్రకటించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సత్తుపల్లి విద్యార్థి జేఏసీ తరుపున వారు కోరుతున్నారు. సత్తుపల్లిని జిల్లాగా ప్రకటించని పక్షంలో సత్తుపల్లి జిల్లా సాధన ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని, సత్తుపల్లిలో ప్రతి కళాశాలలో జిల్లా సాధన కమిటీ వేసి ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని, విద్యార్థి జేఏసీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన విద్యార్థి నాయకులు హబీబ్, ఇనపనూరి రాధాకృష్ణ, ప్రసన్న,ఇమ్రాన్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## మహాన్నదానంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



*మధిర,సెప్టెంబర్9ప్రభాతవార్త*

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాస బ్రహ్మోత్సవాలలో బాగంగా గడిచిన పదిరోజులుగా నిర్వహించిన కార్యక్రమాలు శనివారంతో ముగిసాయి. ఈసందర్భంగా నిర్వహించిన మహాన్నదానం కార్యక్రమానికి మున్సిపల్ వైస్‌చైర్మన్ శీలంవిద్యాలతవెంకటరెడ్డి, మేడికొండకళ్యాణికిరణ్‌లు హాజరై ప్రారంభించారు. శాస్రోక్తంగా కొనసాగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయకమిటితో పాటు గ్రామస్తులు ఏర్పాట్లు చేయడంతో పాటు రోజువారి స్వామివారికి హోమాలు,పూజలు ప్రసాదవితరణ కార్యక్రమాలను నిర్వహించారు.

## కార్మికులారా నేడు ఇల్లందుకు తరలిరండి



*సత్తుపల్లి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన ఇల్లందులో నేడు ప్రగతి శీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సదస్సుకు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎ. శరత్ పిలుపునిచ్చారు.

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టులో శనివారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్నటువంటి కాంట్రార్టు వర్కర్లకు కనీస వేతనాలు, చట్ట బద్దమైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు, యాజమాన్యం విఫమయ్యాయని ఆయన ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎన్నో సార్లు ఆందోళన చేపట్టినా కూడా యాజమాన్యాలు పట్టించుకున్న ధాఖలాల్లేవని ఢిల్లీ, నాగ్‌పూర్, కలకత్తా, హైదరాబాదు వంటి నగరాలలో వేజ్ బోర్డు సమావేశాలు జరుగుతున్న సమయంలో ధర్నాలు,ఆందోళనలు చేపట్టినప్పటికీ సింగరేణి యాజమాన్యాలు పట్టించుకోలేదని శరత్ ఆరోపించారు. ఆదివారం ఇల్లందులో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సుకు సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె . సూర్యం, ఆ పార్టీ ప్రముఖులు జి.రామయ్య, తోకల రమేష్, వెంకన్న, మధుసుధన్‌రెడ్డి తదితరులు పాల్గొంటున్నారని శరత్ తెలిపారు.




## ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




ఉచిత నేత్రవైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం పాత ఎల్ఐసీ ఆఫీస్ ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయం నందు సోమవారం వరంగల్ శరత్ మ్యాక్సీ విజన్ ఐ ఆసుపత్రి వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించి, కేటారక్ట ఆపరేషన్‌కు అర్హులైన వారిని అదేరోజు వారి వాహనాలలో తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్స్ చేసి మరల తిరిగి ఆల్ పెన్షనర్స్ ఆఫీసు వద్ద దింపుతారని, వీరికి ఉచిత మందులు, భోజన వసతి సౌకార్యాలు కల్పిస్తారని తెలియజేశారు. శిబిరంకు వచ్చునప్పుడు పెన్షనర్లు హెల్త్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని దీనికి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అర్హులు, ఆరోగ్య శ్రీ కార్డులు కలిగిన వారికికంటలో దుర్మాంసము ఉన్న వారికి కూడా ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని, జర్నలిస్టులు హెల్త్ కార్డులు కలిగిన వారందరికీ ఉచితంగా కేటరాక్ట్ ఉన్న వారికి ఆపరేషన్లు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్‌వీ ప్రసాద్ కోశాధికారి డి.కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, మంగయ్య, ఎంవీఎస్ నారాయణ, టి.శివప్రసాద్, రాజాబాబు, సుబ్బయ్య చౌదరి, జి.మురళీ కృష్ణ, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, ఐలయ్య, యేటకాని సత్యనారాయణ, డిఎస్ రెడ్డి, రాంబాబు, అక్కయ్య, బీ.రాజు, చుక్కా రాంబాబు, దాసు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టీడీపీ నాయకుల నిరసన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

శనివారం నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ఖండిస్తూ తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పార్లమెంట్ అధ్యక్షులు కొండపలిన్ల రామచంద్రయ్య ఆదేశాల మేరకు భద్రాచలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చలేని చంద్రుడిలా చంద్రబాబు ఉన్నారని, గత 20 సంవత్సరాల నుండి రాజశేఖర్‌రెడ్డి నుండి జగన్మోహన్‌రెడ్డి వరకు 20,30 కేసులు పెట్టినా కూడా ఏది రుజువు కాలేదని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో సైకో జగన్ పాలన పోవాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని, లోకేష్ బాబు యువగలం యాత్రకు చంద్రబాబు యాత్రలకు స్వచ్ఛందంగా ప్రజలు లక్షల్లో వస్తున్నారని, అది చూసి సహించలేక జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడుని ఒక్కరోజైనా జైలులో పెట్టాలని ఉద్దేశ్యంతో అక్రమంగా అరెస్టు చేయించారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని భద్రాచల తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, ఖమ్మంపాటి సురేష్‌కుమార్, కుంచాల రాజారాం, అభినేని శీను, చిట్టిబాబు, రాంబాబు, రాఘవ చారి, దాసన్న, చంటి, వెంకటేశ్వరరావు, ప్రసాద్, అనసూయ, భాగ్యలక్ష్మి, గౌతమి, పాల్గొన్నారు.



## ఎల్ఎఫ్ విద్యాసంస్థలలో ఘనంగా తెలంగాణ బాషా దినోత్సవం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :





కాళోజి జయంతి సందర్భంగా తెలంగాణ బాష దినోత్సవ వేడుకలను స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కాళోజి చిత్రపటానికి విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి వరప్రసాద్, మాగంటి రమష్‌బాబులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్దిని, విద్యార్థులు ఉద్దేశించి ప్రసాద్‌బాబు, రమేష్‌బాబులు మాట్లాడుతూ .. పుట్టుక నీది చావు నీది మిగతా జీవితమంతా ఈ దేశానిది అన్న కాళోజి మాటలు ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ యాస భాషను ప్రపంచానికి చాటి చెప్పిన కాళోజి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాష దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ప్రతి సంవత్సరం లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థలలో కాళోజీతో పాటు మరో ఇతర కవులు కళాకారుల జయంతులు, వర్ధంతులు నిర్వహించి సాహిత్యం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## మొరంపల్లి బంజర ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి: న్యూడెమోక్రసీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మొరంపల్లి బంజర ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్‌ను పెంచాలని, అలాగే 30 పడకల ఆసుపత్రిగా చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించి, వైద్య సేవలు నిర్వహించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వైద్యాధికారిని డాక్టర్ లక్ష్మీ సాహితీకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబులు మాట్లాడుతూ.. మొరంపల్లి బంజర ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్ ప్రాథమిక సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని, ప్రజలకు ప్రభుత్వమే మందులను పంపిణీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ, బూర్గంపహాడ్ సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు, ప్రగతి శిలా మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా, పివైఎల్ జిల్లా నాయకులు బర్ల రామకృష్ణ, న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు సత్యనారాయణ, వైఎస్ రెడ్డి, మంకెన వెంకటేశ్వర్లు, రావూరి సాంబశివరెడ్డి, శేఖర్‌లు పాల్గొన్నారు.

## బిజెపి జెండా అశ్వారావుపేటలో ఎగరాలి

దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ జెండా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎగరాలి అని నాయకులు గరికపాటి మోహన్‌రావు నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం దమ్మపేటలో నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్‌టిపి నుండి గెలిచినా, టిడిపి నుండి గెలిచినా వారు నియోజకవర్గ ప్రజలను మోసం చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజలనే కాకుండా జర్నలిస్టులను మోసం చేసిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంచాయతీ మొదలుకొని ప్రజలకు అందే ప్రతీ సంక్షేమ పథకంలో బిజెపి వాటా ఉందని, బిజెపి లేని పక్షంలో కొన్నిచోట్ల కార్యాలయాలకు తాళాలు తీసే పరిస్థితి కూడా లేదన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మహిళలందరూ బిజెపికి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే కోన శ్రీశైలం, చావా సురేష్ రెడ్డి, కొండపల్లి శ్రీధర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ భూక్యా సీతారామనాయక్, మండలాల అధ్యక్షులు మట్టా వెంకటేష్, దారా నాగేశ్వరావు, వెంకటర్‌రెడ్డి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ధర్నా

దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎపిలో అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరశిస్తూ దమ్మపేటలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రధాన రహదారిపై టిడిపి నాయకులు, అభిమానులు అరెస్టును ఖండిస్తూ ధర్నా చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకులు కాట్రం స్వామిదొర, దమ్మపేట మండల అద్యక్షుడు వలీపాషా, గడ్డిపాటి సత్యం, నందమూరి నాగు, ఎర్రప్ప, సూర్యారావు, మట్టా స్టాలిన్, కొండపల్లి కృష్ణమూర్తి, చందా సుబ్బారావు, సాయిల రామారావు, మాధవరావు, చెన్నారావు, వీరాస్వామి, లక్ష్మణరావు, అశ్వారావుపేట టిడిపి నాయకులు నార్లపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు ఎటిఎ నాయకులు వినతి

దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

ఎటిఎ(ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుకు సంఘ నాయకులు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఇటీవల ప్రకటించిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు ఏజెన్సీ ప్రాంతం, మైదాన ప్రాంతాలను వేరు వేరుగా నిర్వహించాలని కోరారు. డిఎస్సీ 2023 నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు 100శాతం స్థానిక గిరిజనుల చేత జీవోనెంబర్ 3 ప్రకారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎటిఎ రాష్ట్ర కార్యదర్శి కొమరం కృష్ణ, తోలెం వెంకటేశ్వర్లు, కారం రామ్‌దాస్, రాజేష్, వీరభద్రం, కోర్స రామారావు, పెద్ద రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి ట్రైనింగ్‌లో పాల్గొన్న మండల అధ్యక్షులు

దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో జరుగుతున్న తెలంగాణ ప్రదేశ్ కమిటి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులకు జరుగుతున్న ఒక్కరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు శనివారం పాల్గొన్నారు. దమ్మపేట మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, అశ్వారావుపేట అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ములకలపల్లి అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, అన్నపురెడ్డిపల్లి అధ్యక్షులు వనా మగాంధీ చంద్రుగొండ అధ్యక్షులు దారం గోవిందరెడ్డిలు ఈ శిక్షణలో పాల్గొన్నారు.




# మెగాలోక్‌అదాలత్ విజయవంతం

## -2636కేసులు పరిష్కారం-రూ.4,25,425లు జరిమానాలు విధింపు

మధిర,సెప్టెంబర్9(ప్రభాతవార్త)
దేశవ్యాప్తంగా శనివారం ముగిసిన మెగాలోక్‌అదాలత్ కార్యక్రమంలో బాగంగా మధిర జూనియర్ సివిల్‌జడ్జి,అదనపు జడ్జి కోర్టుల్లో,ద్వితీయశ్రేణికోర్టు పరిధిలో మొత్తం 2636కేసులు పరిష్కారమయ్యాయి. ఈకేసులలో ప్రధాన కోర్టులో 1031కేసులకు గాను రూ.1.73,200లు జరిమానాగా, అదనపు కోర్టులో 1223కేసులకు గాను రూ.2,52, 225లను, ద్వితీయశ్రేణికోర్టులో 374కేసులతో పాటు 6సివిల్ కేసులను పరిష్కరించడం జరిగినట్లు న్యాయసేవాసాధికారత సంస్థ కార్యదర్శి జడ్జి కార్తికరెడ్డి తెలిపారు. లోక్‌అదాలత్ సందర్భంగా కోర్టు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ రాజీమార్గంగా కక్షిదారులు కోర్టుల్లో ఉన్న కేసులను



పరిష్కరించుకోవడం మంచిపరిణామమన్నారు. సమాజంలో స్నేహభావంతో మెలగాలని, చట్టాన్ని గౌరవిస్తూ సామాజికబాధ్యతలను కొనసాగిం చాలని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వాతావరణ పరిస్థితులున్నాయని, ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్యయుతంగా జరిగే ఈప్రక్రియలో వివాదాలకు, ఘర్షణలకు తావివ్వకుండా వ్యవహరించాలని ప్రజలను కోరారు. లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయడంలో సహకరించిన న్యాయవాదులు, పోలీస్‌అధికారులు, కోర్టుకానిస్టేబుల్‌లు, కోర్టుసిబ్బందిని ఆయన అభినందిం చారు. ఎపిపిలు ఎన్.నాగలక్ష్మి, జె.భద్రయ్య సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, నంబూరు జనార్ధర్‌రావు, కోట వ్యాఘ్రంచందర్‌రావు, చావలిరామారాజు,దేవరపల్లిసుబ్రహ్మణ్యం,నెల్లూరి రవి,జె.రమేష్,ఎం.సతీష్,గంధం శ్రీనివాసరావు,కానివిజయ్,టి.వెంకట్రావ్‌లతో కోర్టు సిబ్బంది బి.వెంకన్న,ఎస్.దివి,శరత్,బి.హనీషా,ఎస్.గోపాలకృష్ణ,సరయు తదితరులున్నారు.

### చొప్పకట్లపాలెం అంగన్‌వాడీ కేంద్రానికి వితరణ



ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 09
మండల పరిధిలోని చొప్పకట్లపాలెం అంగన్‌వాడీ కేంద్రానికి ఖమ్మం జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ వారి సహకారంతో రూ.25 వేలు విలువ చేసే డిజిటల్ క్లాస్‌రూం ఉపకరణాన్ని శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన తన్నీరు కోటేశ్వరరావు, మాధవి దంపతులు వారి తండ్రి తన్నీరు విశ్వనాథం జ్ఞాపకార్థం ఈ ఉపకరణాన్ని అందజేశారు. ఈ గ్రామంలో ఉన్న మరో అంగన్‌వాడీ కేంద్రానికి త్వరలోనే డిజిటల్ క్లాస్‌రూం ఉపకరణాన్ని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సభ్యులు బయ్యన బాబు, తన్నీరు కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి, సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు, అంగన్‌వాడీ టీచర్లు జయమ్మ, రమాదేవి, గ్రామస్తులు తాళ్లూరి రామారావు, ఎల్లపల్లి కొండలరావు, సామల కొండల రావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, బాలు పుల్లయ్య, తోటకూరి శ్రీనివాసరావు, బొగ్గవరపు రామచంద్రయ్య పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ తెదేపాశ్రేణుల ధర్నా

## -అక్రమ అరెస్ట్‌ను ఖండించిన నాయకులు



మధిర,సెప్టెంబర్9(ప్రభాతవార్త)
తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును నాటకీయపరిణామాలతో నంద్యాలలో పోలీసులు అరెస్ట్‌చేయడాన్ని నిరసిస్తూ ఆపార్టీ శ్రేణులు ఖమ్మంపార్లమెంటరీఅధ్యక్షుండు డా.వాసిరెడ్డిరామనాథం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ధర్నాను నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి వైఎస్సార్‌జంక్షన్ వరకు ప్రదర్శనగా వచ్చిన వీరు జంక్షన్‌వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తంచేసారు. ఈసందర్భంగా డా.వాసిరెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో లాఅండ్‌ఆర్డర్ గతితప్పిందన్నారు. కుట్రలతో, అక్రమకేసులను బనాయిస్తూ ప్రభుత్వం తెలుగుదేశంపార్టీ నాయకులపై చేస్తున్న ఆగడాలు, దాడులను కొనసాగించడను ప్రశ్నిస్తూ ఎపిరాష్ట్రవ్యాప్తంగా యాత్రలను చేస్తున్న క్రమంలో అటు యువగళంతో లోకేష్ చేస్తున్న యాత్రలతో ప్రజల్లో వస్తున్న స్పందనను అడ్డుకునేప్రయత్నంలో బాగంగా ఏసంబంధం లేకపోయినా ప్రభుత్వం తనపరిధిలోని విభాగాలను ప్రేరేపిస్తూ పైసాచిక ఆనందంతో చంద్రబాబును అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈచర్యలను ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని,తక్షణమే చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్‌చేసారు. ప్రజలపక్షాన నిలబడి పారదర్శకపాలనను అందించిన చంద్రబాబుకు పార్టీతో పాటు ప్రజలు అండగా ఉన్నారని, జగన్‌ప్రభుత్వం చేస్తున్న చర్యలను ఎదుర్కొనడంతో పాటు చట్టం న్యాయపరిధిలో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు. అలాగే రాజకీయాలకు అతీతంగా చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ ఆయన సామాజికవర్గానికి చెందిన కాంగ్రెస్,బిఆర్ఎస్,సిపిఎం పార్టీలకు చెందిన నాయకులు ప్రకటనలు చేసారు.

### 10న చిట్యాల ఐలమ్మ వర్ధంతి, 26న జయంతి



ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 09
తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, ధీరవనిత చిట్యాల ఐలమ్మ ఉద్యమస్ఫూర్తిని అనతికాలంలోనే వెలుగులోకి తెచ్చి ప్రాధాన్యతన్నిచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందని రజక సంఘాల రాష్ట్ర చీఫ్ అడ్వయిజర్ కొండూరు సత్యనారయణ, రజక సంఘాల సమితి రాష్ట్ర కోకన్వీనర్ తమ్మారపు బ్రహ్మయ్య అన్నారు.భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం జరిగిన పోరాటంలో ముందు భాగాన నిలబడి పోరాడిన వీరనారి ఐలమ్మ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చి తన కుటుంబాన్ని పోరుబాటలో నడిపిందన్నారు. 'బాంచన్ నీ కాల్మొక్తా' అని బతికే రోజుల్లో విసునూరు దేశ్‌ముఖ్, ఆ ప్రాంత భూస్వాములకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. ఐలమ్మను తెలంగాణ తల్లిగా గుర్తించి 2021న రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 10న వర్ధంతి, 26 న ఆమె జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించే నిర్ణయం చారిత్రాత్మకమన్నారు.ఈ మేరకు జిల్లా కేంద్రాలు, రాష్ట్ర స్థాయిల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు సిఎం బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ద్వారా రాష్ట్ర ఫెడరేషన్ ఎండికి ఉత్తర్వులు ఆదేశాలు జారీ చేశారన్నారు. అందుకు తెలంగాణ రజక సంఘాలు ముఖ్యమంత్రికి అభినందలు తెలియజేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వల్లంకొండ శ్రీనివాసరావు, తమ్మారపు వెంకటేశ్వర్లు, జక్కుల రామారావు, రేగళ్ల శ్రీకాంత్, ఈలప్రోలు కృష్ణ, తమ్మారపు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి'లో ఘనంగా ప్రెషర్స్‌డే

## -అలరించిన 'జబర్దస్త్‌టీం' కళాకారులు




మధిర,సెప్టెంబర్9(ప్రభాతవార్త)
పట్టణంలోని శ్రీనిధి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్‌డే కార్యక్రమాన్ని శనివారం స్థానిక రెడ్డిగార్డెన్స్‌లో నిర్వహించారు. ప్రిన్సిపాల్ టి.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమాన్ని కళాశాల ఛైర్మన్ అనిల్‌కుమార్‌నెహ్రూతో పాటు పలువురు అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా అనిల్‌నెహ్రూ మాట్లాడుతూ,ఇంటర్‌విద్య ప్రతివిద్యార్థి భవిష్యత్‌కు పునాదిగా నిలుస్తుందని, ప్రస్తుత ప్రాపంచీకృత జీవనవిధానంలో మెరుగైన విద్యను అభ్యసించడం ద్వారానే భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలతో కూడిన స్థితికి చేరుకోవడం సాధ్యమౌతుందన్నారు. విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికతో చదువుకోవడం ద్వారానే లక్ష్యం నెరవేరేందుకు మార్గం సులభం కావడంతో పాటు తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చినవారవుతారని, దీనిని ప్రతిఒక్క విద్యార్థి ఆచరణలోకి తీసుకోవాలని కోరారు. అనంతరం జబర్దస్త్ యాదమరాజు టీం తో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో శ్రీనిధి డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ శ్యాంప్రసాద్, జూనియర్,డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు,భోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# కేసీఆర్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు అడుగడుగునా అన్యాయం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):

కేసీఆర్ పాలనలో వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ అడుగడుగునా అన్యాయం జరుగుతోందని, క్రమబద్ధీకరణ హామీని అమలు చేయకుండా నేరపూరిత ద్రోహానికి కేసీఆర్ పాల్పడుతున్నారని జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా ఆరోపించారు. క్రమబద్ధీకరణ ప్రధాన డిమాండ్లపై నిరవధిక సమ్మె చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్, విద్యాశాఖ, సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్‌లో వేరువేరుగా ఏర్పాటు చేసిన నిరసనల శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, నూనావత్ గోవిందు, భూక్యా మోహన్, బట్టు చందర్‌లాల్, కిరణ్మయి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, మాధవి, పార్వతి, డి.వీరన్న, పావని, ప్రశాంత్, సుదర్శన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లు మైనింగ్, టెక్నికల్ సబ్ కమిటీ సమస్యలు పరిష్కరించాలి


కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లు అయినటువంటి మైనింగ్, టెక్నికల్ సబ్ కమిటీ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ, ఎస్‌సీడబ్ల్యుయూ ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ ఎదుట నిరసన తెలిపారు. అండర్ గ్రౌండ్ అన్‌ఫిట్ అయిన వారికి సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, వీటీసీలలో దిగిపోయిన వారికి అవకాశం కల్పించేందుకు విడుదల చేసిన సర్క్యులర్‌ని వెంటనే రద్దు చేయాలని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సూపర్‌వైజర్లను బాధ్యులను చేసి యాజమాన్యం వైఖరిని ఆపేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సీతారామయ్య, సాబీర్‌పాషా, కొరిమి రాజ్ కుమార్, మిర్యాల రంగయ్య, శేషగిరి, వంగా వెంకట్, దమ్మాలపాటి శేషయ్య, వట్టికొండ మల్లికార్జున్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన కనుకుంట్ల కుమార్

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును టీడీపీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి కనుకుంట్ల కుమార్ తీవ్రంగా ఖండించారు. ఎఫ్‌ఐఆర్‌లో ఎక్కడ పేరు లేకుండా సీబీఐ అధికారులు ఎలా అరెస్టు చేస్తారని, రాజకీయ నాయకులకు రాజ్యాంగం కలినపంచిన కొన్ని చట్టాలు చట్టాల వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబుపై ఎన్నో దఫాలుగా ప్రతీ అంశాన్ని భూతద్దంలో పెట్టి చూసినా ఇంత వరకు చిన్న మచ్చ కూడా వేయలేకపోయారని, ఇప్పుడు కూడా ఎలాంటి సంబంధం లేని కేసులో కనీసం ఎఫ్‌ఐఆర్‌లో పేరు కూడా లేకుండా ఒక విజన్ ఉన్న నేత ఈ వయస్సులో కూడా నిత్యం ప్రజల కోసం ఆలోచన చేస్తున్నా ఒక ప్రతిపక్ష నేత నారాచంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాసం రామకృష్ణ దొర, మండవ సురేష్, ఎండీ అక్బర్ పాషా, ఎం.కోటయ్య, ఎండీ తాజ్, శివ నాయక్, ఆనంద్, తాండూరి దుర్గాప్రసాద్, చారుగుండ్ల దేవీ ప్రసాద్, భార్గవ్, రమేష్‌లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య వేదిక వైశ్య గర్జన సమావేశం

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):

మండలంలోని పెద్దమ్మతల్లి గుడి వద్ద ఉన్న అమ్మ ఫంక్షన్ హాల్‌లో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర సెక్రటరీ కాసం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వేదిక వైశ్య గర్జన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నుంచి అన్ని మండలాల ఆర్యవైశ్య ప్రముఖులతో, పట్టణ మండల నాయకులతో, సభానాయలతో ఈ సదస్సు ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్యుల కార్పోరేషన్ గురించి, ఆర్యవైశ్యుల హక్కుల గురించి, ఆర్యవైశ్యుల నిష్పత్తిని బట్టి, ఇన్ని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గురించి వారందరూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దోసపాటి వెంకటేశ్వరరావు, చలవాది ప్రకాష్, కొదుమూరి దయాకర్, బిక్కుమళ్ల సుధాకర్, నాళ్ల మనోహర్‌రావు, మహిపతి రామలింగం, దారా మల్లికార్జున్‌రావు, కొప్పరపు రాము, ఉప్పల వెంకటేశ్వర్లు, బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సతీష్, పెండ్యాల రోజాలక్ష్మీ, బచ్చు రాంకుమార్, కొండెలన శ్రీనివాస్, శమంతకమణి, ఇందిర, మౌనిక, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



ప్రజాకవి రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాస్ రామ్ రాజా కాళోజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక త్రివేణి పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణాల నిజం జమానాల నెలకొన్న ఇబ్బందికర పరిస్థితులను తన కవిత్వంతో ఎదిరించిన ధీరుడు కాళోజీ అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అని కాళోజీ గురించి అన్నారు. కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించి నివాలులర్పించారు. ప్రిన్సిపాల్ సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, సురేష్, సౌజన్య, క్యాంపస్ ఇంచార్జి శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మికోద్యమాల విచ్ఛిన్నం చేసే చర్యలు మానుకోవాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



చట్టపరమైన హక్కులు అమలు చేయాలని, న్యాయ పరమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఉద్యమాలను ఎ, పోరాటాలను సింగరేణి యాజమాన్యం జీర్ణించుకోలేకపోతోందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే హక్కు సింగరేణి అధికారులకు ఎవరిచ్చారని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రశ్నించారు. డిమాండ్ల పరిష్కారం కోరుతూ శనివారం మైనింగ్, టెక్నికల్ సబ్ కమిటీల ఆధ్వర్యంలో హెడాఫీస్‌ఎదుట ఏర్పాటు చేసిన దీక్షల శిబిరం టెంట్‌ను తొలగించి దౌర్జన్యానికి పాల్పడిన సెక్యూరిటీ గార్డులు, వారికి ఆదేశాలు జారీ చేసిన అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గోవిందు, మాచర్ల శ్రీనివాస్, కిష్టోఫర్, గట్టయ్య, రాములు, కొచ్చెర్ల జోసెఫ్, సోమయ్య, తోట రాజు పాల్గొన్నారు.



## మెయిన్ ఆస్పత్రిని సందర్శించిన డైరెక్టర్ (పా) బలరాం

**- సీఎంవో, వైద్యాధికారులతో సమీక్ష**

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ప్రధాన ఆస్పత్రిని శనివారం డైరెక్టర్ (పా) బలరాం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సీఎంవో, వైద్యాధికారులతో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. సింగరేణిలో ప్రధాన ఆస్పత్రి ఒక కీర్తి కిరీటం అని, ఆ కీర్తిని ఇనుమడింపజేసేందుకు మెయిన్ ఆస్పత్రిలో సేవలను మెరుగు పర్చడానికి అన్ని విధాలుగా సీఎండీ శ్రీధర్ సుముఖంగా ఉన్నారని అందులో భాగంగానే సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో అన్ని ఏరియా ఆస్పత్రులను ఆధునీకరించామని, అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండేందుకు వీలుగా ఇటీవల మరికొంత మంది స్పెషలిస్టు డాక్టర్లను నియమించుకున్నామన్నారు. తదనుగుణంగా ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే దిశగా తీసుకున్న చర్యలలో భాగంగా ప్రాథమికంగా ఈ మధ్య కీళ్ల మార్పిడి ఆపరేషన్లను మన ఆస్పత్రుల్లోనే కూడా విజయవంతంగా నిర్వహించుకున్నామని అన్నారు. కార్పోరేట్ ఆస్పత్రులకు ధీటుగా మన ఆస్పత్రుల్లో కూడా రూ.5 కోట్ల వ్యయంతో అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంవో డాక్టర్ సూజాత, ఏసీఎంవోలు విక్టర్ వందనం, సునీలా, సీనియర్ పీవో మండల శ్రీనివాస్, అన్ని స్పెషలైజేషన్ల డాక్టర్లు, మెడికల్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారుడిపై కేసు నమోదు

పాల్వంచ, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):

సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన కుమ్మరికుంట్ల నాగేశ్వరరావుపై పాల్వంచ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. తన స్కూటీపై ఏడుగురు పిల్లలను ఎక్కించుకొని అతివేగంగా నడిపాడు. పాల్వంచ బీసీఎం రోడ్‌లో స్కూటీపై ఏడుగురు చిన్నారులతో అతివేగంగా వెళ్తున్న వీడియోపై పాల్వంచ పోలీసులు స్పందించారు. అతన్ని అదుపులో తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై బాణాల రాము తెలిపారు.



# కిన్నెరసాని నీళ్లు బురదమయం

**- అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా**
**- ఎమ్మెల్యే వనమాకు సవాల్ విసిరిన కామేష్**



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం పట్టణ ప్రజలకు తాగునీరు కింద కిన్నెరసాని జలాలు గత 30 రోజులుగా బురద నీరుగానే వస్తున్నాయని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. శనివారం బూడిదగడ్డలో పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్ అధ్యక్షతన జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కిన్నెరసాని జలాల విషయమై బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంత జరుగుతున్నా ఎమ్మెల్యే వనమా, మున్సిపల్ పాలకవర్గం, మున్సిపల్ అధికారులు ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారులు ఎలాంటి చలనం లేకపోవడంతో కిన్నెరసాని నీటిని సీఎం కేసీఆర్‌కి పోస్టల్ పార్శిల్ ద్వారా పంపించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతీ గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్యలు ఉన్నాయని అన్నారు. ఇది పూర్తిగా ఎమ్మెల్యే వైఫల్యమని ఆరోపించారు. ఈ సమావేశంలో గంధం మల్లికార్జున్‌రావు, మాలోత్ వీరు నాయక్, శనిగరపు నిరంజన్‌కుమార్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం

*పాల్వంచ, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కాళోజీ నారాయణరావు వేషధారణలో వచ్చి ఆయన కవితలను గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ కాళోజీ నారాయణ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, బ్యాచ్ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, ప్రీ ప్రైమరీ ఇంచార్జి శిరీష, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు ఎన్‌సీ క్వార్టర్లను కేటాయించాలి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్‌లో ఉన్న ఎన్‌సీ టైప్ క్వార్టర్లను ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు కేటాయించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ఈ మేరకు ఏరియా జీఎం శాలెంరాజును కలిసి మాట్లాడారు. ఎన్‌సీ క్వార్టర్లు ఖాళీగా ఉండటంతో జంతువులు, పాములు, పందులు, క్రిమి కీటకాలు డోర్లకు, కిటికీలకు చెదలు పట్టడం వల్ల పాడైపోతున్నాయని, ఉద్యోగులకు కేటాయిస్తే అవి వాడుకలోకి వస్తాయని అన్నారు. ఈ విషయంపై జీఎం సానుకూలంగా స్పందించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## గద్దర్, సాయిచంద్‌లకు నివాళులర్పించిన గెర్షోమ్

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*
ప్రజా యుద్ధనౌక, తెలంగాణ ఉద్యమకారుడు గద్దర్, గాయకుడు సాయిచంద్‌ల మృతికి గాంధీపథం చారిటీ చైర్మన్ చింతలచెర్వు గెర్షోమ్ నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని వారి నివాసాలకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## కాంట్రాక్టు ఉద్యోగులకు మద్దతు తెలిపిన బీజేపీ

*పాల్వంచ, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ధర్నా చౌక్ వద్దకు బీజేపీ పార్టీ నాయకులు వెళ్లి మద్దతు తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... గత 15 సంవత్సరాల నుంచి విద్యాశాఖలో పనిచేస్తున్న వీరిని తక్షణం రెగ్యులైజేషన్ చేయాలని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ అనేక సందర్భాల్లో అనేక బహిరంగ సభల్లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంట్రాక్టు ఉద్యోగం అనే పదమే ఉండదని అన్నారని, కానీ వచ్చిన తెలంగాణలో చాలా శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయక పోవడం చాలా దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మానిపురి ప్రభాకర్, మాలోత్ గాంధీ, మాలోత్ ప్రశాంత్, హాతీరాం, దొడ్డ రాంబాబు, జి.మోహన్, చందు, సాల్కు, విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యను కలిసిన ఎడవల్లి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*
డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో నూతనంగా ఎన్నికైన పట్టణ, మండల అధ్యక్షులతో డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. తమకు ఇచ్చిన అధ్యక్ష బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిసానతమని కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని, పట్టణంలో ప్రతీ వార్డులో మండలం ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని, తమ మీద నమ్మకంతో తమకు బాధ్యతలు ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాయల శాంతయ్య, మల్లికార్జున్, నూకల రంగారావు, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి శేఖర్, లోగాని మురళీ పాల్గొన్నారు.







## బీఎంఎస్‌ను వీడిన నాయకులు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*



మల్లెంపాటి ప్రభాకర్‌రావు, మొగిలిపాక రవిలకు మద్దతుగా రుద్రంపూర్, సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు బీఎంఎస్‌కు గుడ్‌బై చెప్పారు. వారి బాటలోనే మేమంతా అంటూ వారు బీఎంఎస్‌ను వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకునేందు సిద్దమయ్యారు. ఈ మేరకు శనివారం జరిగిన సమావేశంలో జేవీఆర్‌వోసీ నుంచి ఎలుకపల్లి ఉమాశంకర్, మొగిలిపాక నరసింహారావు, ఆనంద్, సింగరి శ్రీనివాసరావు, యాదగిరి, యాకూబ్‌పాషా, పిండి రమేష్, వినోద్, పండు, సలీమ్ రసూల్, అజయ్, సునీత, మర్తమ్మ, సావిత్రమ్మ, లింగమ్మలు మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు.

## రాజ్యాంగానికి విరుద్దంగా చంద్రబాబు అరెస్టు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*



రాజ్యాంగానికి విరుద్దంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబును అరెస్టు చేసిన సీబీఐకి మంచి బుద్ధి ప్రసాదించాలని టీడీపీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి కనుకుంట్ల కుమార్ అన్నారు. శనివారం కొత్తగూడెం పోస్టాఫీస్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఎఫ్ఐఆర్‌లో ఎక్కడ పేరు లేకుండా సీబీఐ అధికారులు ఎలా అరెస్టు చేస్తారని, రాజకీయ నాయకులకు రాజ్యాంగం కల్పించిన కొన్ని చట్టాలను కొంత మందికి చుట్టాలుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసం రామకృష్ణ దొర, సురేష్, అక్బర్ పాషా, కోటయ్య, తాజ్, ఆనంద్, సర్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్‌లో కాళోజీ జయంతి

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*
మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 109వ జయంతిని నిర్వహించారు. అదనపు కమాండెంట్ అంజయ్య పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిజాంల నిరంకుశ పాలనను దుయ్యబట్టి, అక్షరం రూపం దాల్చిన సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అని చెప్పారు. అందుకే కాళోజీ జయంతిని మనం తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. కాళోజీ తామరపత్ర, పద్మ విభూషణ్ లాంటి పురస్కారాలను అందుకొని ప్రజా కవిగా బిరుదు పొందారని అన్నారు. అసిస్టెంట్ కమాండెంట్‌లు సీతారాం, నాగభూషణం, ఇ.వీరన్న, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



# హవ్వా... ఇది రోడ్డేనా..!

**- నడవటానికి నరకయాతన పడుతున్న ప్రజలు**
**- ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం**
**- ఓట్ల కోసం వస్తే తగిన బుద్ది చెప్తాం అంటున్న స్థానికులు**
**- గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో కమిషనర్‌కు ఫిర్యాదు**



పాల్వంచ, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:
"హవ్వా... ఇదేం విడ్డూరం... ఇది మారుమూల పల్లెటూరిలో పొలాలకు వెళ్లే రహదారి అనుకుంటే మీరంతా పప్పులో కాలేసినట్లే నండోయ్... ఎందుకంటే ఇది పొలాలకు వెళ్లే రహదారి అస్సలే కాదు... ఎందుకంటే ఇది పాల్వంచ పట్టణం నుంచి నెహ్రునగర్‌కు వెళ్లే రోడ్డండోయ్ బాబు... ఇది చూసిన వారంతా... ఇలా చెప్పుకుంటున్నారు... గతంలో ఇక్కడ రోడ్డు ఉండాలే... ఇప్పుడు ఏంటి మాయమైపోయింది... వర్షాకాలంలో రోడ్డును తవ్వేసి పొలం చేసేశారా... లేదా చెరువు ఏమైనా నిర్మాణం చేపట్టారా...? అవేమీ కాకపోతే మరి ఇక్కడ ఉండాల్సిన రహదారి ఏమైనట్టు... కబ్జా దారులు ఏమైనా ఆక్రమించేసుకున్నారా..? అంటూ స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు... అధికారుల నిర్లక్ష్యం.. ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదు... స్థానిక ఎమ్మెల్యేకు చెప్పినా ఆయన పెడచెవిన పెట్టేశారు... మున్సిపల్ అధికారులకు చెప్తే వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు... అందుకే వర్షాకాలంలో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీళ్లు చేరి బురదమయంగా దర్శనమిస్తోంది...

**– ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం**



జిల్లాలోని పాల్వంచ పట్టణం నెహ్రునగర్‌లో రోడ్ల దుస్థితి పూర్తిగా జలమయం అయ్యే పరిస్థితి ఏర్పడింది. వర్షం పడితే చాలు నడవటానికి కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం తాత్కాలికంగా నడవటానికి వీలుగా రోడ్డు వేసే నాథుడే కరువయ్యాడు. స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లినా ఉపయోగం లేని పరిస్థితి. పలుమార్లు పత్రిక రూపంలో కూడా ప్రజలు రోడ్డు లేక వారు పడుతున్న ఇబ్బందులను చెప్పుకున్నారు. కొంత మంది స్థానికులు మా ఓట్లు కోసం వస్తారు కానీ మా బాధలు పట్టించుకోరా మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి... కదా ఓట్ల కోసం రండి తగిన బుద్ధి చెప్పాలని ధిక్కర స్వరం వినిపిస్తున్నారు. పేరుకే మున్సిపాలిటీ పరిధి అని చెప్పుకోవడానికి తప్ప మా బాధలు ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వర్షం పడితే చాలు నడక నరకం అవుతుంది. బంగారు తెలంగాణ అన్నారు ఇదేనా... కరెంట్ తీగలు తెగి నీటిలో వేలాడుతున్నాయి కనీసం స్తంభాలు లేని పరిసిస్థితి. అసలు జన జీవనంలో బ్రుతకుతున్నామా అడవిలో బ్రతుకుతున్నామా ప్రజలు వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు అంటే కాంట్రాక్టులు జేబులు నిండే విధంగా కాదు ప్రజలకు సేవ చేయడం కాదని చెప్తున్నారు.

**– గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో కమిషనర్‌కు ఫిర్యాదు**

నెహ్రునగర్ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోకి వస్తుందని, ఆ గ్రామాన్ని పట్టించుకోవాలని, రహదారి మార్గం ఏర్పాటు చేయాలని గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందించారు. మున్సిపాలిటీ అధికారులు ఆ గ్రామాన్ని పట్టించుకోవాలని, రహదారి సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇక్కట్లు తొలగించాలని కోరారు.



## కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:
దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 46 విద్యార్థులకు సాధారణ వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. నాలుగురు జ్వర పీడుతులకు రక్త పోతలు సేకరించి, మందులను పంపిణీ చేశారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని రాపిడ్ ఫీవర్ సర్వేను నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటి సర్వేలో నీటి తొట్టల్లో లార్వాలను గుర్తించి నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సాగర్, హెల్త్ అసిస్టెంట్ నర్సింహారావు, పలువురు ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి




**- కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:
పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు స్థానిక ఐఎంఏ హాల్‌లో పట్టణంలోని మత పెద్దలందరితో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు చెప్పారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు గణేష్ ఉత్సవ కమిటీలు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమాచారం అందించి గణేష్ మంటపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కుల మతాలకు అతీతంగా పండుగలను ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పోలీస్ వారు సూచించే నిబంధనలను ప్రతీ ఒక్కరూ తప్పక పాటించాలని కోరారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ పెద్దన్న కుమార్, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ రమేష్, త్రీ టౌన్ సీఐ మురళీ తదితరులు పాల్గొన్నారు.




## కలహాలు లేని సమాజమే నిజమైన అభివృద్ధికి దృశ్యరూపం

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:
క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్ద మనసుతో క్షమించి రాజీ మార్గంలో పయనించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. సమాజ సుఖశాంతులకు రాజీమార్గమే ఉత్తమమని న్యాయమూర్తి అన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడటమే లోక్ అదాలత్ ధ్యేయమని స్పష్టం చేశారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందని, కుటుంబ కలహాలను విడనాడి తమ కేసులను సామరస్యంగా రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవడంద్వారా డబ్బు, సమయం ఆదాతో పాటు ఇరువురు స్వేచ్ఛా జీవితాన్ని గడుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఆడెపు నీరజ, జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, పీపీ రాధాకృష్ణమూర్తి, ఏపీపీ పీవీడీ లక్ష్మి, విశ్వశాంతి, లావణ్య, బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, జనరల్ సెక్రటరీ రావిలాల రామారావు పాల్గొన్నారు.

## గూడెం ప్రజల రుణం తీర్చుకునేందుకు నిరంతరం పనిచేస్తా

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ప్రజల రుణం తీర్చుకునేందుకు వారి కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు కూడా వెనుకాడబోనని, నిరంతరం పనిచేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 23, 24, 25, 26, 33, 34 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ.16 కోట్ల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. వనమా పర్యటన సందర్భంగా మహిళలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ప్రతీ ఒక్కరినీ పలకరిస్తూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన అంతిమ లక్ష్యమని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం అని అన్నారు. కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, కౌన్సిలర్లు కాసుల ఉమారాణి, సాహెరా బేగం, అంబుల వేణు, బాలిశెట్టి సత్యభామ, రావి మమత, శ్రీనివాసరెడ్డి, రుక్మాంగదర్ బండారి, కోలాపురి ధర్మరాజు, వేముల ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

## వివాదాలను వీడి రాజీ కుదుర్చుకుంటే అందరికీ మంచిది

**-మెజిస్ట్రేట్ లీగల్ అథారిటీ చైర్మన్ ఎం. వెంకటేశ్వర్లు.**

మణుగూరు రూరల్,సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:



విభేదాలు అనేవి పెంచుకుంటే జీవిత కాలం కొనసాగుతాయని పంతాలకు పట్టింపులకు పోకుండా కేసులు రాజీచేసుకుని ప్రశాంతమైన జీవనాన్ని పొందాలని మెజిస్ట్రేట్ లీగల్ ఎయిర్సెల్ అథారిటీ చైర్మన్ ఎం. వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరు ప్రథమ శ్రేణి కోర్ట్ ఆవరణలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్,మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు,సబ్ డివిజన్ సిఐలు,ఎస్సైలు కోర్టు సిబ్బంది,పాల్గొన్నారు. అనంతరం మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెండింగ్ కేసులు పరిష్కారానికి వచ్చిన వారికి పులిహార ప్యాకెట్లను మెజిస్ట్రేట్ ఎం. వెంకటేశ్వర్లు అందజేశారు.

# ఖమ్మంలో ప్రతిపౌరుడు గర్వపడేలా చేశాం

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలోని 43వ డివిజన్ వీడీఓస్ కాలనీలో వైద్యులు శ్రీరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిధిగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. గతంలో ఇక్కడ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ప్రజల కష్టాలు చెప్పుకోవడానికి కూడా సరైన వ్యవస్థ ఉండేది కాదని అన్నారు. ఎక్కువ శాతం నీళ్లతో రాజకీయం చేసే పరిస్థితి ఉండేదని, రెండు రోజుల పాటు స్నానాలు చేయని ఘటనలు లేకపోలేదని అన్నారు. ఇక్కడ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ను ఏర్పాటు చేశామని, ఇంత అద్భుత మార్కెట్ ప్రజల సౌకర్యార్థం నిర్మించిమని, ఇదే మార్కెట్‌ను మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో చూపించారని, అంతటి ఘనత మన మార్కెట్‌కు ఉందని అన్నారు. ప్రతి గల్లికి రోడు వేసామని, మట్టి రోడ్లు లేకుండా చేసామని, ఖమ్మంను ప్రతి పౌరుడు గర్వపడేలా చేశామన్నారు. నాకు వేరే వ్యాపకం లేదని, కేవలం ఖమ్మంను అభివృద్ధి పరచడమే లక్ష్యమని, నేను ఖమ్మం బిడ్డను అని, భూమి పుత్రడుని అని తెలిపారు. ఖమ్మం అభివృద్ధి కోసం పట్టుదలతో ఉన్నమని, అందుకే వేల కోట్లు నిధులు తెచ్చామని, నాకు ఖమ్మంపై బాధ్యత ఉందని తెలిపారు. అభివృద్ధిని మధ్యలో అపడం మనకు మంచిది కాదని, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు విజయవంతంగా పూర్తి కావాలన్న, మరింత అభివృద్ధి జరగాలన్న మళ్ళీ బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అన్నారు. డాక్టర్ కుతుంబాక శ్రీరాం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో సాంబశివ రెడ్డి, మద్దినేని వెంకటరమణ, కుతుంబక బస్వనారాయణ, గరికపాటి వెంకటేశ్వరరావు, నెల్లూరి చంద్రయ్య, చేకూరి సత్యం బాబు, ఎపూరి మధుసుధన్, పోట్ల శ్రీకాంత్, డాక్టర్ మిక్కిలినేని విజయ్‌కుమార్, బత్తుల మురళి, సిరిపురపు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న వెంకటనారాయణ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్‌లో ఖమ్మం అసెంబ్లీ నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలని ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ కోరుతూ, దరఖాస్తు ఫారంను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆసక్తి కలిగిన కార్యకర్తలకు నాయకులను వారందరికీ దరఖాస్తు పెట్టుకునే అవకాశం కల్పించిన గొప్ప పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు.

## సిరి చైతన్యలో తెలంగాణ భాషా దినోత్సవం

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త ః**




శ్రీ టౌన్ గుట్టలబజార్‌లో గల సిరి చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాణ భాషాదినోత్సవాన్ని శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కవి ప్రసెన్ మాట్లాడుతూ.... ప్రతి విద్యార్ధి తెలంగాణ యాస, భాషలను రక్షించుకోవాలని తెలుగు భాష మీద అభిమానం పెంచుకోవాలని కోరారు. మరో కవి సుభాషిణి మాట్లాడుతూ... కాళోజి నారాయణరావు ఆశయాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు ఎం రవిందర్, అధ్యాపకులు శ్రీనివాస్, రామారావు, రమేష్, శ్రీలత, రాణి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా సత్యప్రసాద్



**ఖమ్మం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త ః** ఖమ్మం జిల్లా నూతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బి సత్యప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బి సత్యప్రసాద్, ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా శనివారం ఆయన నూతన కలెక్టరేట్‌లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీరించే ముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త ః** స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో ప్రజా కవి, ప్రజాసామ్యవాధజ, మానవతావాధి, పద్మవిభూషణ్ శ్రీ కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని కాళోజి చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ....కాలోజి తెలంగాణ ప్రాంత విలువైన సాహిత్యపు ఆస్తి అని పుట్టుక నీది... చావు నీది...బ్రతుకంతా దేశానిదే అన్న కవి అంటూ అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి పాప్తి, అన్యాయాన్ని ఎదిరించినోడే నాకు ఆదాధ్యుడని సూటిగా చెప్పిన మానవతావాధి కాళోజి అని అన్నారంటూ నిజాం నిరంకుశ పాలనలో అణచివేయబడిన తెలంగాణ యాస, భాషలు నేడు పాఠ్యపుస్తకాలలో పాఠ్యంశాలుగా పొందుపంచి ఎమన యాస, భాషలకు అద్భుతమైన గౌరవం తెచ్చుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టట్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ఎం ప్రసన్నరావు, ఉపాద్యా యులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.






## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం ప్రధాన రహదారి నుండి 15వ డివిజన్ పుట్టకోట వరకు సుడా నిధులు రూ.7.40కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డివైడర్ నిర్మాణ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పుట్టకొట నందు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ రావూరి కరుణ, కురాకుల వలరాజ్, ఆంధ్ర బ్యాంక్ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ భీరెడ్డి నాగచంద్రరెడ్డి, మున్సిపల్ ఎస్ఈ రంజిత్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు, నాయకులు సంక్రాంతి నాగేశ్వరరావు, సైదుబాబు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్నటువంటి అభి.వృద్ధి పనులను నగర మేయర్ పునుకొల్లు నీరజ శనివారం పరిశీలించారు. స్థానిక 14వ డివిజన్ నందు సిసి డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం లకారం ట్యాంక్ బండ్ పక్కన పార్క్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, 14వ డివిజన్ కార్పొరేటర్ కూరాకుల వల రాజు, సీనియర్ కార్పొరేటర్, 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, డిఈ ధరణికుమార్, ఏఈ సతీష్, నాయకులు పైడిపల్లి సత్యనారాయణ, మొర్రిమేకల కోటయ్య, సత్తిగోపాలరావు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



టిపిసిసి ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు. ఏఐసీసీ ఆదేశానుసారం టీపీసీసీ, సీఎల్పీ, ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే పిలుపు మేరకు హైదరాబాదులోని ఆర్టీసీ కళ్యాణమండపంలో జిల్లా, సిటీ, బ్లాక్, మండల అధ్యక్షుల శిక్షణా శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని నగర, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులతో కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, శీలం వెంకటనర్సిరెడ్డి, గాలి దుర్గారావు, కొమ్మినేని రమేష్ బాబు, కాసర చంద్రశేఖర్‌రెడ్డి, శివ వేణు, పెద్దబోయిన దుర్గాప్రసాద్, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, గోళ్ళ అప్పారావు, తలారి చంద్రప్రకాష్, కళ్లెం వెంకటరెడ్డి, భూక్యా బాలాజీ నాయక్, మంగీలాల్, స్వర్ణ నరేందర్, వేముల కృష్ణప్రసాద్, కందుల వీరబాబు, కొర్రపాటి సాల్మన్‌రాజు పాల్గొన్నారు.




## కాళోజి జీవితం స్ఫూర్తిదాయకం

**-బిటిపిఎస్ చీఫ్ ఇంజినీర్ బిచ్చన్న**

*మణుగూరు రూరల్,సెప్టెంబర్ 09 (ప్రభాతవార్త):*



తెలంగాణ మండలికానికి గౌరవాన్ని తీసుకొచ్చిన కాళోజీ జీవితం సూర్తిదాయకమని మణుగూరు బిటిపిఎస్ చీఫ్ ఇంజినీర్ బిచ్చన్న అన్నారు. ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు 110వ జయంతి,తెలంగాణ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు మాట్లాడే ప్రాంతాల్లో పుట్టి ఇతర భాషలను మాట్లాడుతూ తెలుగు రాదని చెబుతూ తెలుగు భాషను మరుగున పడవేసిన వారికి కనువిప్పు కలిగించేలా కాళోజీ నారాయణరావు తన రచనలతో ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చారన్నారు.

## కేటీపీఎస్‌లో కాళోజీ జయంతి ఉత్సవాలు


*పాల్వంచ, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):*



పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల్లో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 109వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కేటీపీఎస్ సీఈ వెంకటేశ్వర్లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సివిల్ మోక్షవీర్, సీనియర్ ఇంజనీర్లు రాంబాబు, కృష్ణయ్య, ఫసీయుద్దీన్, మాన్గా, వెల్ఫేర్ ఏడీఈ భాగం రాధాకృష్ణ, పుల్లారావు, సురేంద్రాచారీ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి కందిమళ్ళ సోదరులు భారీవిరాళం

*అశ్వాపురం,సెప్టెంబర్09,(ప్రభాతవార్త).*




మండలపరిధిలోని మొండికుంటలో శరవేగంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి ప్రవాస భారతీయులు మొండికుంటకు చెందిన కందిమళ్ళ సత్యనారాయణరెడ్డి,కందిమళ్ళ అంజిరెడ్డి సోదరులు వారి తండ్రి కీర్తిశేషులు కందిమళ్ళ రాఘవరెడ్డి జ్ఞాపకార్థం మొండికుంటలోనే నివసిస్తున్న వారి మాతృమూర్తి కందిమళ్ళ జానమ్మ చేతులమీదుగా శనివారం ఆలయ నిర్మాణకమిటీ చైర్మన్,గ్రామ సర్పంచ్ మద్రి మల్లారెడ్డికి 10,01,116రూపాయల చెక్కును అందజేశారు. పుట్టినగడ్డపై తరగని ప్రేమాభిమానాలతో ఆలయ నిర్మాణానికి భారీ విరాళం అందజేసిన కందిమళ్ళ సోదరులకు సర్పంచ్ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ గ్రామప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## దానధర్మ ట్రస్టు వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:*

మణుగూరు మున్సిపాలిటీలోని సుందరయ్యనగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కొంత నగదును అందజేసినట్లు ట్రస్టు చైర్మన్ గంటా రాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లక్ష్మి, శ్యామల, స్వరూప, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘర్ వాపసీలో కల్లూరి రామారావు

*అశ్వాపురం,సెప్టెంబర్09,(ప్రభాతవార్త).*



ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి రామారావు ఘర్‌వాపసీ కార్యక్రమంలో భాగంగా శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు,అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటి సభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి బీజేపీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్ళి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య,మండల కార్యదర్శి కోలా భాస్కర్,ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మా సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మున్నూరుకాపు సంఘం ఆర్థిక సాయం

*అశ్వాపురం,సెప్టెంబర్09,(ప్రభాతవార్త).*



అశ్వాపురంకు చెందిన యువరైతు సిద్దు శివ(32)అకాలమరణం చెందాడు. మృతుని దశదిన కర్మలకు శనివారం మండల మున్నూరుకాపు సంఘం నాయకులు 12వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు కమటం వెంకటేశ్వరరావు, నాయకులు తోట శ్రీనివాసరావు,కోలా నాగేశ్వరరావు, పడాల నాగరాజు,మండెపూడి నాగరాజు,కోలా భాస్కర్,పసుపులేటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసిన మిత్రుడు

*అశ్వాపురం,సెప్టెంబర్09,(ప్రభాతవార్త).*



అశ్వాపురంకు చెందిన యువరైతు సిద్దు శివ(32)ఇటీవల అకాలమరణం చెందగా మృతుని దశదిన కర్మలకు శనివారం అతని స్నేహితుడు మండల కేంద్రానికి చెందిన గోకినపల్లి కృష్ణ క్వింటా బియ్యం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చి,తన ఔదార్యాన్ని చాటుకున్నాడు.మంచి మిత్రుడిని,తన ఆటోడ్రైవర్‌ను కోల్పోయానని,ఆపద సమయంలో మృతుడి కుటుంబసభ్యులకు తోడుగా వుంటానని కృష్ణ తెలిపాడు.

## సింగరేణి హెల్త్‌క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:*

మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో శనివారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా వైద్యఆరోగ్యవిభాగం, సింగరేణి సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. తొలుత గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి 163మందికి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ శేషగిరిరావు పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సులోచన, పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్, సర్పంచ్ సతీష్, వైద్యసిబ్బంది షారోన్, వనజ, కృష్ణవేణి, సురేందర్, నవీన్, వెంకటమారేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేసీ ఏజెంటు కార్యాలయం నందు శనివారం గైర్హాజరు ఉద్యోగులకు వారి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగు నిర్వహించారు. మణుగూరు ఏరియా పీకేసీ గని నందు 2023వ సంవత్సరం విధులకు గైర్హాజరవుతున్నా ఏడుగురు ఉద్యోగులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ ఎండీ.మదార్‌సాహెబ్, వి.రామేశ్వరరావు, పిట్ సెక్రెటరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ సూత్రాలు తప్పనసరిగా పాటించాలి

**- మణుగూరు ఏరియా పీకేసీ ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:*



పనిప్రదేశంలో తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటించాలని మణుగూరు ఏరియా పీకేసీ ప్రాజెక్టు మేనేజర్ దండమూడి రాంబాబు అన్నారు. ఆయన శనివారం పీకేసీ ఆవరణలో దుర్గా ఓబీ కంపెనీ కార్మికులకు రక్షణ సూత్రాలపై అవగాహన కల్పించారు. ఓసీ-4 మేనేజర్ జి.శ్రీనివాసరావు, ఓబీ ఇన్‌చార్జి కళ్యాణ్‌రాం, సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, సతీష్, ధీక్షిత్, సామేలు, సజద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:*



మణుగూరు మండలం అయోధ్యనగర్, బెస్తగూడెం గ్రామాలలో శనివారం మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ శివకుమార్ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, రాధ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ విధానాలపై పోరాటాలు చేయాలి

**- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:*




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాలపై ఏకకాలంలో కార్మికులు పోరాటాలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు అన్నారు. ఆయన శనివారం మణుగూరు గోల్డెన్ ఫంక్షన్‌హాలు నందు సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ప్రముఖ రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు బండారు రమేష్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, కార్యదర్శి ఏజె.రమేష్, గద్దల శ్రీనివాస్, పిట్టల అర్జున్, వెంకటమ్మ, నబీ, ధనలక్ష్మి, రవికుమార్, సత్యం, వీరన్న, రాములు, నర్సింహారావు, ఈశ్వరరావు, ప్రసాద్, నాగభూషనం తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో పాతిపెట్టిన రాఘవ మృతదేహం వెలికితీత

## -పాతిపెట్టిన శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేయడం ఇదే ప్రప్రధమం



**కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** పాతిపెట్టిన శవాన్ని వెలికితీసి బాధిత కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తుల సమక్షంలో పోలీసులు, రెవిన్యూ అధికారులు, వైద్యులు పోస్టుమార్టం నిర్వహించిన సంఘటన కామేపల్లిలో శనివారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు పోలీసులు, బాధిత కుటుంబీకులు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన మోసం రాఘవ (30) అనే యువకుడు ప్రైవేట్‌గా ఎలక్ట్రీషన్ వృత్తి చేసుకుంటూ... మరోవైపు తనకున్న కారును కిరాయికి నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే గత నెల 31న కారు కిరాయికి వెలుతున్నాని ఇంటిలో చెప్పి వెళ్ళిపోయాడు. మహబూబాబాద్ జిల్లా



తొర్రూరులో దాబా హోటల్ వద్ద స్పృహ కోల్పోయి పడి ఉన్నాడు. అక్కడ వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు రాఘవ సోదరుడు మరి కొంత మంది వెళ్లి రాఘవను ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతూ ఈ నెల 2వ, తేదీన మృతి చెందాడు. డాక్టర్‌కి ఫుడ్ పాయిజన్ అని చెప్పడంతో పోస్టుమార్టం చేయించకుండా రాఘవ మృతదేహాన్ని కామేపల్లిలోని వైకుంఠదామంలో పాతి పెట్టారు. రాఘవ దహన సంస్కారాలు అయిన తర్వాత రాఘవ సెల్‌లో కాల్ డేటాను కుటుంబీకులు పరిశీలించారు. రాఘవ అపస్మారక స్థితిలో ఉన్న రోజున రాఘవతో కామేపల్లికి చెందిన ఓ మహిళ అనేకసార్లు మాట్లాడిన ఫోన్ కాల్స్ ఉన్నాయి. ఆ రోజు ఏం జరిగిందనే విషయాన్ని బంధువులు ఆరా తీయగా రాఘవ ఆగస్టు 31వ, తేదీన కామేపల్లికి చెందిన మహిళను కారులో తీసుకెళ్ళినట్లు తెలుసుకొని రాఘవ మృతికి కారణం ఆ మహిళా అని అనుమానించి కామేపల్లి, తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు తొర్రూరు ఎస్సై జగదీష్, పోలీసులు, కామేపల్లి తహశీల్దార్ కె. లక్ష్మీ, రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఖమ్మం వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా అర్జున్, ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మాజీ సర్పంచ్‌లు అజ్మీరా హరినాయక్, అజ్మీరా రాందాసునాయక్, బిజెపి రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీనునాయక్, సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, ప్రజాపంధా మండల కార్యదర్శి ఎన్‌వి రాకేష్, సిపిఐ జిల్లా నాయకురాలు ఏపూరి లతాదేవి, బండి శ్రీను, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. పాతిపెట్టిన శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేయడం గ్రామంలో ఇదే ప్రథమం.



దీంతో శవంను చూసేందుకు భారీగా మహిళలు, గ్రామస్తులు, యువజనులు, పంచాయితీ సిబ్బంది తరలివచ్చారు.




## మావోకి ఘన నివాళులు

**ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:** ఇల్లెందు మండలంలోని కొమరారం గ్రామంలో సీపీఐ న్యూడెమోక్రసీ నాయకుడు మోతిలాల్ మావో చిత్రపటానికి నివాళులర్పించి జోహార్లు తెలిపారు. చైనాలో పుట్టినటు వంటి మావో చైనాలో జరుగుతు న్నటువంటి పీడిత ప్రజల కోసం మావో చేస్తున్నటువంటి ఎన్నో ఉద్యమాల ఆకర్షితులై భారతదేశంలో క్రమక్రమంగా విస్తరించిందన్నారు. భారతం ఇండియాగా మార్చినంత మాత్రనా బాగుపడదంటూ అన్నారు. రైతు కుటుంబంలో పుట్టి విద్యార్థి దశ నుంచి విప్లవ ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని, 1918 లైబ్రరీ అసిస్టెంట్‌గా పనిచేశారని, 1921లో కమ్యూనిస్టు పార్టీని స్థాపించారని, 1976లో సెప్టెంబర్‌లు మావో మరణించారని, చైనా ఫాదర్ ఆఫ్ మావోగా చైనా ప్రజలు పిలుస్తారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నడుం బిగించాలని అన్నారు.

## రాజకీయ కుట్రతోనే చంద్రబాబు అరెస్టు

**ఇల్లందు, అర్బన్, సెప్టెంబర్ ప్రబాతవార్త9:** జాతీయ అధ్యక్షుడు, మాజీ ఏపీ సీఎం నార చంద్రబాబు అరెస్టు రాజకీయ దురుద్దేశ్యంతోనే జరిగిందని ఇల్లందు నియోజకవర్గ కోర్డినేటర్



ముద్రగడ వంశీఅన్నారు. అయన అరెస్టును నిరసిస్తు బుగ్గవాగు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, రాబోవుఎన్నికల్లో ప్రస్తుత సీఎం జగన్‌మోషన్‌రెడ్డి ఓడిపోతాడనే భయంతోనే కేంద్రతో కుమ్మకైన అక్రమ కేసుటు పెట్టించి అర్థరాత్రి అరెస్టు చేయించారన్నారు. యునేతం లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి ఓర్వలేక ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. రాబోవు ఎన్నికల్లో సీఎం జగన్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యమ్రంలో నాయకులు రమేష్, నాగరాజు, సాల్మన్‌రాజు, శ్యామ్ తీవారీ, రవి, మొగిలి, వేంకటేశ్వర్లు, సంజయ్‌శ్రీహరి, వాసు, వినీత్ తదిరులు పాల్గొన్నారు.

## ఏరియర్స్‌ను ఒకే ధఫా చెల్లించాలని దీక్ష



**ఇల్లందు, అర్బన్, పెప్టెంబర్, ప్రబాతవార్త9:** 11వ వేజ్ బోర్డుకు సంబందించిన ఏరియర్స్ బకాయిని ఒకే ధపాలో చెల్లించాలని ఏఐటీయుసి అనుబంధ సింగరేణి వర్కర్స్ యునియన్ అధ్వర్యంలోబధవారం జీఎం కార్యాయలం ముందు నిరహర దీక్షను నిర్వహించారు. బ్రాంచీ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, ఏరియర్స్ రెండి విడతల్లో చెల్లింపు విఘమంలొ అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ విషయమై తాము సింగరేణి యాజమాన్యన్ని ప్రశ్నించినప్పటికి తమ సంఘ వినతిని ఏమాత్రం పట్టించుకోవటం లేదన్నారు. లాభాల్లోని 35శాతం వాటా చెల్లించాలలిన, అలవెన్సులపై ఆదాయపు పన్ను ,ఈ నెల 14 తేదిలోగా ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై అన్ని ఏరియాల జీఎం కార్యాలయల ముందు ధర్నాలు నిర్వహించి జీఎంలకు వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ధర్నా అనుంతంర ఇంచార్జీ జీఎం పంచా శ్రీనువాస్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యమ్రంలో గడదాసు నాగేశ్వరరావు, సాంబమూర్తి, నూనె శ్రీను, తిరుమల, రవి, ఇబ్రహీం, నర్సయ్య, బొల్లెదుల శ్రీను, వడ్లశ్రీను, లక్ష్మినారయణ, సత్యనారయణ, బ ఎచ్చిరెడ్డి ,సీపీఐ నాయకులు శంకర్, బంధన నాగయ్య,, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకూ జరుగు పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జరిగిన సమావేశంలో నాయకులు కొలికపోగు కాంతారావు, ముసలయ్య, అశోక్ కుమార్, సొరకాయల సీతారాములు మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎదురు చూస్తున్న క్రమంలో పాలకపక్షాలు హామీలు ఇవ్వడమే తప్ప చట్టబద్ధత కల్పించడం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈనెల 22వ వరకూ నిరాహార దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం

**దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడి అరెస్టు అప్రజాస్వామికం అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రాజకీయ కక్షతో చంద్రబాబు పట్ల వ్యవహరించిన తీరు దుర్మార్గమని అన్నారు. పద్నాలుగేళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుపై అసత్యాలతో కట్టు కథలతో ఆయన ప్రతిష్ఠ దెబ్బతీసే కుట్ర చేశారని అన్నారు. కనీస న్యాయ సూత్రాలు పాటించకుండా మాజీ సిఎం పట్ల అమర్యాదరగా వ్యవహరించారన్నారు. చంద్రబాబు అరెస్టును తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మెచ్చాను కలిసిన నూతన డిఇ

**అశ్వారావుపేట :** పంచాయతీ రాజ్ డిఇగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామం శనివారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ఆయన స్వగృహం తాటిసుబ్బన్నగూడెంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యేకు డిఇ పుష్పగుచ్ఛం అందజేశారు. ఎఇ శ్రీధర్ ఉన్నారు.

డిఇని సత్కరించిన ఎంపిపి: డిఇగా బాధ్యతలు చేపట్టిన రామంను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శనివారం ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇ శ్రీధర్, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గోవులు తరలిస్తున్న వ్యాన్ పట్టివేత

అక్రమంగా గోవులు తరలిస్తున్న వ్యాన్‌ను స్థానిక పోలీస్‌లు శనివారం పట్టుకున్నారు. ఎపిలో అలమంద నుండి ఖమ్మంకు బొలోరో వాహనంలో 14 ఆవులు తరలిస్తుండగా పేటలో పోలీస్‌లు తనిఖీ చేసి పట్టుకున్నారు. విచక్షనా రహితంగా అక్రమంగా గోవులను తరలిస్తున్న అప్పలరాజును అదుపులోకి తీసుకొని గోవులను పాల్వంచ గోశాలకు తరలించారు.

## పండ్ల మొక్కల పంపణి



**ఇల్లందు, అర్బన్, పెప్టెంబర్, ప్రబాతవార్త9:** సింగరేణి అధ్వర్యంలో జేకే ఓసీ నిర్వాసిత ప్రాంత వాసులకు జీఎం జాన్ ఆనంద్ శనివవారం పండ్ల మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగజీఎం మాట్లాడుతూ, రోజు, రోజుకు భూతాపం పెరిగిపోతుందని, దీన్ని తగ్గించాలంటే మొక్కలను పెంచాల్సి అవసరం ఉందన్నారు. పండ్లు, పూలు, ఇతర మొక్కలను పెంచి పర్యావర్ణాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రంలో ఎస్ఓటు జీఎం మల్లయ్య, శ్రీనివాసు, ధనూంజయ్, రవికుమూర్, సాయిస్వరూవ్, టీబీజీకేఎస్ నాయకుడు రంఘనాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సదస్సును విజయవంత చేయండి : యాకుబ్ షావలి

**ఇల్లందు, అర్బన్, పెప్టెంబర్, ప్రబాతవార్త9:** నేడు నిర్వహించే సింగరేణి కాంట్రాకు కార్మికుల సదస్సును విజయవతం చేయాలని ఇఫ్టూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘంరాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్ షావాలి కాంట్రాక్టు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం చంద్ర కృష్ణమూర్తి భవనంలో నిర్వహించిన సమావేశంలో అయనపాల్గొని మాట్లాడారు. సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను శ్రమదోపిడికి గురిచేస్తున్నట్లు ఆరోపించారు. కనీస వేతనం చట్టాన్ని అమలు చేయకకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు మండిపడ్డారు. పర్మినేట్ కార్మికులకు కలిపించే సదుపాయాలను వీరికి వర్తిపంచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో రఘు, వెంకన్న, సుమిత్ర, పద్మ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌డీ కేంద్రంలో శ్రీమంతాలు, అక్షరాభ్యాసం

*దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:*

రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశాల మేరకు ఈనెల 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొమ్ముగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం శ్రీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లారం సర్కిల్ సూపర్ వైజరు బూరుగు సాలమ్మ పాల్గొని పలువురు గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసంలు చేశారు. గర్భం దాల్చిన దగ్గరి నుండి ప్రసవం అయ్యేంత వరకు పౌష్టిక ఆహారం తీసుకోవాలని తద్వారా శిశువు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మీ మీ పరిధిలోగల అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువలతో కూడిన ఆహారం కోడిగుడ్లు, బాలామృతం, ఆకు



కూరలతో కూడిన భోజనం వంటివి తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను మరియు శిశువు పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని, సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.




## చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



*దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :*

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత వారం రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ వసతి గృహాల దినసరి వర్కర్లు ఆయా ప్రాంతాలలోని ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఒకే రోజు సమ్మె నోటీస్ అందించారు. స్పందించని అధికారుల తీరుతో విసుగుచెందిన దినసరి వర్కర్లు ఈ నెల 12 వతేదీన చలో హైదరాబాద్, కార్యక్రమాన్ని చేపట్టారు. రాజధానిలో కూడా రాష్ట్ర స్థాయి అధికారులకు, ప్రజా నాయకులకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించి అటు తర్వాత ఇందిరా పార్క్ వద్ద తమ నిరసన గళాన్ని మొదటిసారిగా వినిపిస్తామన్నారు. ప్రతితి మండలంలో ఉన్న ఆయా వర్కర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి వసతి గృహాలలో వంటలు చేయకుండా నిలువరిస్తామని, నిరసన కార్యక్రమాన్ని గతంలో 100 రోజులు చేసిన తర్వాత జీతాలు పెంచుతామని బూటకపు మాటలు చెప్పి మాట తప్పిన అధికారులు , ప్రజా ప్రతినిధులకు హెచ్చరికలు చేశారు. ప్రధానంగా టైమింగ్ స్కేలు ఇవ్వాలని, తమను రెగ్యులర్ చేయాలని, కనీస గౌరవ వేతనం అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఆర్సీ అమలు చేయాలని, వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని, ఆరోగ్య భద్రత, భీమా సౌకర్యం కల్పించాలని తదితర సహజమైన డిమాండ్లను ప్రభుత్వం తీర్చాలని కోరుతున్నారు. కార్యక్రమంలో బి.వెంకన్న, దాస్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సుబ్బారావు ,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం



*ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 09*

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని టిడిపి మండలధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అన్నారు. చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో శనివారం కార్యకర్తలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ వైసిపి కుట్రల్లో భాగమే అన్నారు. టిడిపికి పెరుగుతున్న జనాదరణ చూసి ఓర్వలేక వైసిపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే చంద్రబాబును అరెస్ట్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు షేక్ నబీ సాహెబ్, వీరమోహనరావు, సెంటూ సాహెబ్, కొంపెల్లి నగేష్ పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



*ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 09*

పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు శనివారం పంపిణీ చేశారు. బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పగడాల సతీస్‌రెడ్డి, ఎంపిపి గుమ్మడి గాంధీ ఆధ్వర్యంలో ఉప్పాక గ్రామంలో కొడం రజిత కు 20వేలు, చంద్రగిరి రఘుకు 16 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పునెం సుజాత, ఉప సర్పంచ్ గుంటుపల్లి రామారావు, సొసైటీ డైరెక్టర్ కొండేరు రాము, పార్టీ సీనియర్ నాయకులు వాసుబాబు, ఉప సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షులు కొండేరు నాగభూషణం, రైతు సమన్వయ కమిటీ మండలాధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళోజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*

కాళోజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రినిపాల్ మోతే రాజ్‌కుమార్ అన్నారు.మండలంలోని గిర్నిబావి మహత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల్లో శనివారం కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి తెలంగాణ మాండలిక భాషా దినోత్సవాన్ని నిర్వహించారు.అనంతరం ఆదర్శవాని పాఠశాల్లో కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా చేశారు.

## పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు



*చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*

ఎలాంటి వివక్షత లేకుండా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తుందని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి అన్నారు.ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.పంట నష్టపరిహారం మంజూరులో అవకతవకలు జరిగాయి అంటూ కాంగ్రెస్ పార్టీతో పాటు మరికొంతమంది చేసిన ధర్నా ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేవలం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృషితో నర్సంపేటలో రైతులకు పరిహారం మంజూరు అయిందన్నారు.ఇందులో రాకుండా ఉన్న రైతులకు ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందన్నారు.అంతే తప్ప ఇలా తప్పుడు ఆరోపణ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.ఈ సమావేశంలో రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జడ్పి కో ఆప్షన్ సభ్యులు ఏండి రఫీ, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ రవి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లయ్య రామ్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, రాజన్న, శ్రీధర్ రెడ్డి, ఉపేందర్, సతీష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



*నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*

త్రైత సిద్ధాంత భగవద్గీత నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మండలంలోని రామతీర్థం గ్రామంలో శనివారం అట్టహాసంగా ముగిసాయి.నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పురవీధులలో స్వామివారిని పల్లకితో ఊరేగింపు నిర్వహించగా ఆ పల్లకిని ఎమ్మెల్యే పెద్ది కొద్దిదూరం మోసుకు వెళ్లారు.అనంతరం నిర్వాహకులు భక్తి పాటలు ఆలపించడంతోపాటు నారాయణమూర్తి శ్లోకాలను పఠనం చేశారు.ఈ కార్యక్రమంలో మౌబాద్ కమిటీ సభ్యులు మడకం కృష్ణవేణి రవి, నాయకులు, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, స్థానిక ఎంపీటీసీ బొల్ల శ్రీలత రమేష్, సర్పంచ్ కలకోటి కిరణ్, ఉప సర్పంచ్ చాంద్ పాషా, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నిత్యపూజలు



*దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :*

స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని నెలరోజులుగా నిత్య పూజలు వైభవంగా జరిపించారు. ఆలయకమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రరావు ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం భక్తులకు మహా అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వందల సంఖ్యలో భక్తులు ప్రతి శుక్రవారం అన్నదానంలో పాల్గొంటున్నారు. అంతేగాక బుధవారం అయ్యప్ప స్వామి, శుక్రవారం దుర్గా మహాలక్ష్మి, వాసవీ కన్యకాపరమేశ్వరీ, శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తూ పలువురి భక్తులచే పూజింపబడుచున్నారని చైర్మన్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం 5.30 నిమిషాలనుండి గణపతి హోమ ప్రక్రియ జరుగుతుందని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆలయఅర్చకులు కోరారు. గ్రామస్థులు ఆలయ శాశ్వత సభ్యుల సహకారం తోనే ఈ పుణ్య కార్యక్రమాలను యధావిదిగా నిర్వహించ గలుగుతున్నట్లు చైర్మన్ తెలిపారు.

## ఏఈఓను దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

*ఖానాపూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈఓ విధులు నిర్వర్తిస్తున్న తుప్పురి సంధ్యని విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఖానాపూర్ గ్రామానికి చెందిన రైతు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు తన వ్యవసాయ భూమికి పంట నష్టపరిహార చెక్కు రాలేదని ఏఈఓ వద్దకు వచ్చి ప్రశ్నించి,దురుసుగా ప్రవర్తించి,కులం పేరుతో దూషించి, అవమానించాడని ఏఈఓ ఫిర్యాదు చేయగా అతని మీద ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవ్ తెలిపారు.

# దాతలు సహకరించాలని సర్పంచ్ స్రవంతి విజ్ఞప్తి

**కారేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** కారేపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో నిర్మాణం పూర్తి చేసుకున్న పబ్లిక్ టాయిలెట్స్ వద్ద పెండింగ్ పనులు పూర్తి చేయడానికి దాతలు సహకరించాల్సిందిగా సింగరేణి సర్పంచ్ ఆదరల స్రవతి కోరారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ... విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ మాదారం డోలమైట్ మైన్స్ యాజమాన్యం రూ. 6లక్షల వ్యయంతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు వివిధ పంచాయితీల నుండి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి విచ్చేయుచున్న మహిళలు



టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై డోలమైట్ అదికారులు సహకారంతో పబ్లిక్ టాయిలెట్స్ పూర్తి అయ్యాయని ముందు భాగంలో రేకులతో షెల్టర్ వేయడంతో పాటు చుట్టూ ప్రహరీగోడ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి దాతల సహకారం అవసరం ఉందన్నారు. గ్రామ పంచాయితీలకు నిధులు విడుదల కాకపోవడంతో మండల ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని డోలమైట్ మైన్స్ యజమాన్యాన్ని సంప్రదించగా రూ. 6లక్షల వ్యయంతో పూర్తి చేశారన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ కు విద్యుత్ ఏర్పాటుతో పాటు స్దానిక ప్రజల ఉపయోగం కోసం రేకులతో షెల్టర్ నిర్మాణ పనులు పూర్తి చేయవల్సి ఉంది. దీనికి సంబంధించి గ్రామ పంచాయితీల వద్ద నిధుల కొరత ఉన్నందున పెండింగ్ పనులు పూర్తి చేయడానికి దాతలు సహకరించాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాల కోసం 8790203436నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## వైరాలో తెదేపా నిరసన



**వైరా, సెప్టెంబర్09, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరరెస్టులకు నిరసనగా వైరా మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని నిరసన తెలియజేశారు. నల్లబ్యాడ్జీలు చేతబట్టి ర్యాలీ నిర్వహించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మని దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైరా పట్టణ అధ్యక్షులు కిలారు సురేందర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్న పార్టీ పెద్దలు చేస్తున్న దోపిడి, ప్రజల పట్ల వ్యవహరిస్తన్న రైతును ఎండగడుతూ నిరసనకు విధానాలను గంజాయి కల్తీ మద్యం అమ్ముతున్న ప్రజలను దోచుకుంటూ ఎండకొడుతున్నారని, ప్రశ్నిస్తున్న నాయకులను అక్రమ అరెస్టులు చేసూనత వ్యతిరేకిస్తున్నారని ఉండటం జీర్ణించుకోలేక పెద్ద పెత్తందారులను రాజ్యాంగ పరిస్థితులను వారి సొంత రాజ్యంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందలపూడి మధుసూదన్‌రావు, మోత్కూరు వెంకటేశ్వరరావు, మాదినేని రామారావు, సూర్యదేవర వెంకటకృష్ణ, సేవా కాంతారావు, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, కంపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో అండగా ఉండాలి



**వైరా, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:** వృద్ధాశ్రమాలకు వారి యొక్క అవసరాలు తీర్చే విధంగా వసతులు కల్పించాలని ఉద్దేశ్యంతో లయన్స్‌క్లబ్ వైరా ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు దొడ్డా సుధాకర్ సహకారంతో వృద్ధులకు బకెట్స్, లోటాలు, డోర్ మాట్స్, గ్లాసులు ఇతర అవసరాలు తీర్చేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు పాల్గొని మాట్లాడుతూ గతంలో లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో వివిధ రకాలుగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ వసతులు కల్పించామని, అదేవిధంగా క్లబ్ సభ్యులు యొక్క సహకారంతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, బాధ్యులు కట్ల సురేష్, ఆశ్రమ నిర్వాహకులు నర్సింహారావు, విజయ, వృద్ధులు తదితరులు

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**కారేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** సింగరేణి మండలం సీతారామపురం గ్రామంలో దివ్యాంగుడు కొండమీద నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు 4016పెన్షన్ పెంచిన సందర్భంగా వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆదేశానుసారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదబోయిన ఉమాశంకర్ సీనియర్ నాయకులు పర్సా పట్టాభి రామారావులు మాట్లాడుతూ.... 9సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో దేశంలో ఈ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నాయన్నారు. 3వ ఆసరి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు సుడిగాలి బిక్షమయ్య, పోట్ల రామచంద్రయ్య, సర్పంచ్ బానోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, స్దానిక వార్డు సభ్యులు మన్మధరావు, యువజన నాయకులు భూక్యా రాంకిషోర్ నాయక్, బానోత్ కోటి, గుగులోత్ హారు, వికలాంగులు మల్సుర్, బానోత్ వీరన్న (చక్రం) ఎర్రబోలు విజయ, పోలూరి రామారావు, స్దానిక నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల నందు తెలంగాణ భాషా దినోత్సవం



**వైరా, సెప్టెంబర్09, ప్రభాతవార్త:** న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల నందు తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ఆయన పుట్టినరోజైన సెప్టెంబర్9న తెలంగాణ భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ సుమన్ కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు కాళోజి నారాయణరావు కవితలను, రచనలను చదివి తెలంగాణ భాష స్ఫూర్తిని పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, తెలుగు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## చంద్రబాబు అరెస్టు పట్ల టీడీపీ నిరసన



**కారేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ శనివారం టీడీపీ నేతలు నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లే కార్డు పట్టుకొని నిరసన తెలిపారు. టీడీపీ జిల్లా అదికార ప్రతినిధి మండిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుని ఖండిస్తున్నట్లు తెలిపారు. అర్ధరాత్రి 3గంటల సమయంలో ఒక జడ్ క్యాటగిరి ఉన్న బాబుని అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాసాని లక్ష్మీనారాయణ, యాకూబ్ ఆలి, కంచి రమేష్, కొండలరావు, చిన్న శ్రీను, గంగరబోయిన శ్రీను, ఆలెం వెంకటేశ్వర్లు, కొత్త తిరపయ్య, ముప్పార వెంకటేశ్వర్లు, ఉన్నం నాగేశ్వరరావు, పోలూరు రామారావు, బొగ్గారపు ముఖర్జీ, రామకృష్ణ, బందేలి చిలుముల రాములు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**కారేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు కారేపల్లిలో విద్య పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గాంధీనగర్ గ్రామానికి చెందిన ఎజ్జు రవి, సునిత దంపతులు గత నెల 22వ తేదీన ఖమ్మంలోని ఓ ఫంక్షన్‌కు వెళ్ళి తిరిగి వస్తుండగా బైపాస్ రోడ్డులోని శ్రీశ్రీ సర్కిల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య,భర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సునీతకు 2కాళ్ళు విరిగిపోగా వైద్యులు ఒక కాలును పూర్తిగా తొలగించారు. మరో కాలుకు తీవ్ర గాయం కావడంతో వైద్యం కష్టతరంగా మారింది. ఇదే క్రమంలో భర్తకు ఒక కాలు విరిగింది. కాగా దంపతులకు వైద్య ఖర్చులకు రూ. 8లక్షలు ఖర్చు అవుతాయని, ఇద్దరి పరిస్దితి దారుణంగా ఉందని డాక్టర్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కారేపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో 1993లో 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు శనివారం ఖమ్మంలోని హాస్పిటల్‌కి వెళ్ళి భార్యాభర్తలను పరామర్శించి రూ. 13వేలను కుటుంబ సభ్యులకు అందజేసి తమ స్నేహబంధాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి పేద, అనాధలు, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ జర్నలిస్ట్ కందుల ప్రసాద్, జానకి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

**దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుజ్జేల్లుగలపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటిరెప్పాలా కాపాడుకుంటామన్నారు. పథకాలతో ప్రతి నిరుపేదను ఆదుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాట్ల భద్రయ్య, పోన్నం మొగిలి, ఇమ్మడి యుగేందర్ పాల్గొన్నారు.

# ఎలక్షన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి

### అధికారులకు జిల్లా అదనపు

### కలెక్టర్ మధుసూధన్‌నాయక్ ఆదేశం

*తల్లాడ, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త)*

ఎలక్షన్ల ప్రక్రియకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్‌నాయక్ ఆదేశించారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులపై ఈ నెల 19 వరకు దరఖాస్తులు తీసుకోవచ్చని, కొత్త ఓటర్ల నమోదుకు ఫాం-6,7,8 నమూనాలపై త్వరితగతిన ఎప్పటికప్పుడు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ వి. రవికుమార్‌ను ఆదేశించారు. అలాగే విద్యార్థులకు సంబంధించి సర్టిఫికేట్ల ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు వేగవంతంగా చేయాలని, జాప్యం మాత్రం చేయవద్దని కోరారు. 58, 59 జీఓలకు సంబంధించిన సర్వే పూర్తి చేసి పట్టాలు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు డిటి వనజ, గిర్దావర్లు రాధిక, శ్రీనివాసాచారి, సీనియర్ అసిస్టెంట్ సుజాత, సర్వేయర్ శ్రావణి, జూనియర్ అసిస్టెంట్లు శ్రీను, ఎస్‌కె. సాజిద్, రహీమ్, షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సీజనా సోషల్‌మీడియా ప్రభావమా

### -శుభాశుభ కార్యక్రమాల్లో నేతల ఫోటోలతో ప్రచారం-మానవత్వ విలువలను అనుసరించాలంటున్న ప్రజలు

*తల్లాడ, సెప్టెంబర్09(ప్రభాతవార్త)*

ఎన్నికల సీజనో లేక సోషల్‌మీడియా ప్రభావంతో రాజకీయపార్టీలకు చెందిన పెద్ద, చోటామోటా నాయకులు ఒక్కశోభన కార్యక్రమం మినహా శుభాశుభ కార్యక్రమాలలో పాల్గొంటూ ఫోటోలు దిగుతూ విస్తృత ప్రచారం చేసుకునేందుకు ఉత్సాహం చూపుతుండడం చర్చనీయాంశంగా మారింది. నాయకులకంటే మేమేమైనా తక్కువ తిన్నామా అనే రీతిలో మండల,గ్రామస్థాయి నాయకులు కూడా కార్యక్రమాల్లో బంధువులు,కుటుంబసభ్యులు ఉండగా వేదికల వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీల వద్ద ఫోటోలు దిగుతూ సామాజికమాధ్యమాల్లో పోస్టింగ్‌లు చేస్తుండడం చూస్తుంటే వీరు పెళ్లి తంతులో బాగంగా దంపతులను కలిపే కార్యక్రమానికి కూడా ఆహ్వానిస్తే అక్కడకూడా హాజరై ప్రచారం చేసుకునేందుకు వెనుకాడని స్థితిలో కొందరు వ్యవహరిస్తున్న తీరు జుగుప్సాకరంగా, విమర్శలకు తావిచ్చేదిగా మారింది. గతంలో ఏదైనా కార్యక్రమానికి గాని, అనారోగ్యానికి గురైనవారిని కాని, మృతిచెందిన వారి పార్థీవదేహాన్ని సందర్శించి ఆకుటుంబాన్ని పరామర్శించి తాము అండగా ఉన్నామన్న భరోసాను కల్పించేవారు. అలాగే శుభకార్యక్రమాలకు హాజరై ఆశీర్వాదాలు అందించి వారిచ్చే ఆతిథ్యం స్వీకరించడం ఆనవాయితీ. అయితే ప్రస్తుతం ఈట్రెండ్ సాంప్రదాయ మానవీయ విలువలను పక్కనపెట్టి శవాల పక్కన కూడా నిలబడి నవ్వుతూ ఫోటోలు దిగడం వంటి చర్యలు పరిపాటిగా మారాయి. పేదమధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు ఆపదలో ఉంటే ఆదుకునే పరిస్థితికి భిన్నంగా పరామర్శల పేరుతో చేస్తున్న హంగామా, సదరు సందర్భంగా నిర్వహించే విందు కార్యక్రమాలకు గ్రూపులుగా హాజరై చేస్తున్న తీరు ఆయా కుటుంబాలకు ఓదార్పునిచ్చేదిగా కాకుండా భారంగా మారుతుండడం పరిపాటిగా మారింది. ఆత్మీయ ఆప్యాయతలను, భరోసాలను కల్పించేందుకు దోహదపడాల్సిన కుటుంబవ్యవస్థ, స్నేహితులు, సమాజంలో ఉన్న హితులకు అదనంగా కొంతమంది చేస్తున్న వింతపోకడలు విమర్శలకు తావిచ్చేవిగా మారుతున్నాయి. ఇదిలా ఉండగా వృద్ధాప్యంలో ఉన్న తల్లితండ్రులకు సేవచేయాలన్న తపన వారు బ్రతికున్నప్పుడు చూపని వారు కూడా వారు మరణించిన తరువాత నిర్వహిస్తున్న కార్యక్రమాలు, లక్షలు ఖర్చుచేసి చేస్తున్న విందులు నానాటికి అంతరించిపోతున్న రక్తసంబంధపు, మానవత్వ విలువలకు పరాకాష్టగా మారుతున్నాయి. కార్యక్రమం ఏదైనా సదరు కుటుంబానికి మేమున్నామన్న భరోసాను ఇచ్చేదిగా, ఆపన్నహస్తం అందించేదిగా ఉండాలే తప్ప ఆవేదికను నాయకులుకాని ఇతరులెవరైనా కూడా ప్రచారాల కోసం ఉపయోగించుకునేదిగా మాత్రం ఉండకుండా వ్యవహరించాల్సిన అవసరం సామాజికదృక్పదం తప్పనిసరి అనేది పలువురు వ్యక్తంచేస్తున్న అభిప్రాయం.

# చంద్రబాబు నాయుడు అరెస్టు .... ప్రజా స్వామ్యాన్ని ఖూనీ

### ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన దేశం నాయకులు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త):*

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం నంద్యాలలో అరెస్టు చే యడాన్ని ఆంధ్ర ప్రదేశ్



జగన్ ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేశారని దేశం నేతలు తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. మాజీ మంత్రి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు నాయుడు రామకోటేశ్వరరావు, ఖమ్మం పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షులు బొంతు శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోట సత్యనారాయణ, జిల్లా నాయకులు ముబ్బడి శ్యామ్ సుధాకర్, కంచర్ల వెంకటేశ్వరరావులు తీవ్రంగా ఖండించారు. ప్రజా స్వామ్య వ్యవస్థను ప్రజలచే ఎన్నుకోబడి ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌ను అభివృద్ధి చేయడంలో పరిపాలనాధక్షుడిగా పేరు పొందిన నారా చంద్రబాబు నాయుడిన చట్ట విరుద్ధంగా అరెస్టు చేయడాన్ని వారు సీఎం జగన్ కక్షపూరితంగా నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని వారు హెచ్చరించారు. అనంతరం బీఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కూడా దేశం శ్రేణులు సైకో జగన్ ... రౌడీ జగన్ డౌన్ .. డౌన్ చంద్రబాబు జిందా బాద్ అంటూ



దేశం నేతలు నినాదాలు చేశారు. ఎన్. నాగార్జున నాని, మోరంపూడి రవి, బండారు చిన్నబాబు, వల్లపూడి వేణు నిరసన తెలిపినవారిలో ఉన్నారు.

వేంసూరులో ......

మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడిని శనివారం అక్రమ అరెస్టు చేయడాన్ని వేంసూరు మండల తెలుగు దేశం పార్టీ తీవ్రంగా ఖండించింది. ప్రజా సామ్యానికి విరుద్ధంగా సైకో జగన్ తన ఆనందం కోసం అక్రమంగా కేసులు పెట్టి చంద్రబాబుని అరెస్టు చేయడాన్ని యావత్ ప్రజానికం సైకో పాలనను గమనిస్తుందని, ఆ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశంపార్టీ అనుబంధ తెలుగు రైతు కార్యదర్శి బొంతు భాస్కర్‌రావు, ఆ పార్టీ నాయకులు విఠల్ మధు, మురళీ రెడ్డి, షేక్ బోలా, తెలుగు మహిళా నాయకురాలు బొంతు విజయలక్ష్మీ, సత్యవతి, సుగుణ అరెస్టు పట్ల నిరసన తెలిపారు.

# సత్తుపల్లి వార్త



### మానవత్వం చాటుకున్న కొండూరు సుధాకర్

*కల్లూరు, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త)*

కల్లూరు మండల పరిధిలోని గోపాలకుంటకు చెందిన నిరుపేద ముస్లిం సోదరి ఖాసింబి అనారోగ్యంతో ఖమ్మం కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందింది. విషయం తెలుసుకున్న కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్‌కు ముస్లిం పెద్దలు తెలియజేయగా ఈ విషయాన్ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి బలపరిచిన సత్తుపల్లి అభ్యర్థి కొండూరు సుధాకర్‌కు తెలియజేయగా వెంటనే స్పందించి దయాకర్‌రెడ్డి ఆసుపత్రిలో ఖాసింబి చెల్లించాల్సిన బిల్లును ఒక రూపాయి లేకుండా మానవాదృక్పదంతో చెల్లించి కల్లూరు వచ్చేలా చేశారు. ఈ ఈ సందర్భంగా ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, కొండూరు సుధాకర్‌కి, కాటేపల్లి కిరణ్‌కి ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

### జిల్లాలో ఒక సీటును కాంగ్రెస్ మాదిగలకు కేటాయించాలి

*కల్లూరు, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సీ రిజర్వేషన్ సీట్లలో ఒక రిజర్వేషన్ సీటును మాదిగ కులస్తులకు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ కార్యదర్శి కొలికపోగు వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీకి సూచించారు. 2009 అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి ఖమ్మం జిల్లాలో గల రెండు ఎస్సీ రిజర్వేషన్ సీట్లు అయిన మధిర, సత్తుపల్లిని మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకే కేటాయిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఖమ్మం జిల్లాలో గల ఐదు నియోజకవర్గాల్లో మాదిగల ఓట్లు 1,78,000 వేలు కాగా, మాలలవి కేవలం 78 వేలేనని గుర్తు చేశారు. జిల్లాలో ఎస్సీ సామాజికవర్గంలో బలమైన వర్గంగా మాదిగ కులస్థులు ఉన్నారన్నారు. మాదిగల ఓట్ల శాతం 17 శాతం అని, మాలలవి ఓట్ల 7 శాతమే ఉన్నాయని, కాబట్టి సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో మాదిగ కులస్తులకు ఏదో ఒక సీటు కేటాయించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకుని ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ నియోజకవర్గాల్లో ఏదో ఒక సీటు మాదిగలకు కేటాయించాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి పనిచేస్తామని హెచ్చరించారు.

### అయిలూరి నాగమ్మకు నివాళులు





*తల్లాడ, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో అయిలూరి నాగమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, కొండూరు సుధాకర్ పరామర్శించారు. శనివారం నాగమ్మ దశదిన కర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుమారులు శేగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అయిలూరి శ్రీనివాసరెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి వెంట స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### యువత ఓటరు నమోదుకు మరో అవకాశం

*వెన్నారావుపేట, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)*

18 సంవత్సరములు నిండిన యువతి యువకులు ఓటరు నమోదుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు తాసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అక్టోబర్ 1 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు అక్టోబర్ 19 లోగా ఓటర్‌గా నమోదు చేసుకొనుటకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చినందున మీరందరూ మీ సేవా కేంద్రాల వద్ద గాని, బిఎల్ఓ ఆప్ నందు గాని లేదా ఓటర్స్. ఈసీఐ. గౌట్. ఇన్ నందు గాని ఓటు హక్కు కొరకు మీ ఆధార్ కార్డు మరియు మీకు సంబంధించిన పదవ తరగతి మెమో, స్టడీ సర్టిఫికెట్‌ల జిరాక్స్ కాపీలను ఫారం-06తో జతపరిచి అప్లికేషన్ చేసుకోగలరని తహశీల్దార్ పేర్కొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను విజయవంతం చేయండి



**కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**
తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ పిలుపు నిచ్చారు.

శనివారం కామేపల్లిలో గుండా బిక్షారెడ్డి భవన్‌లో సీనియర్ నాయకులు వింజం నాగభూషణం అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 17వరకు మండలంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్పూర్తితో చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన వీరులకు గ్రామ గ్రామాన సభలు నిర్వహించి వారి త్యాగాలను కొనియాడటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు బాదావత్ శ్రీనివాస్, ఉప్పతల వెంకన్న, కిన్నెర రామచంద్రయ్య, అనంత రాములు, రైతు సంఘం మండల అధ్యక్షులు సకినాల శ్రీనివాస్, దేవుళ్ళ వీరభద్రం, కోటయ్య, ఏర్పుల శాంతయ్య, కాటినేని కృష్ణమూర్తి, గుండా వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**
సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను ప్రభుత్వం సత్వరమే క్రమబద్దీకరణ చేయాలని కోరుతూ గత 6రోజులుగా చేస్తున్న ధర్నా శిబిరాన్ని కామేపల్లి మండల యుటీఎఫ్ అధ్యక్షులు ఎం.నర్సింహారావు శనివారం సందర్శించి ఉద్యోగులకు సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలని, వారి సర్వీసులను క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, యుటిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం ముద్దులపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వహణ, వైద్య సిబ్బంది పనితీరు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలు వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. గ్రామంలో డెంగ్యూకేసు నమోదు కావడంతో డాక్టర్ నెల్లూరి చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు గ్రామస్తులకు, ముఖ్యంగా జ్వరాల భారిన పడిన వారికి నిర్వహించారు. డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు పరిసరాలకు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని, తాజా ఆహార పదార్ధాలు తీసుకోవాలని రాత్రివేళల్లో నిద్రించే సమయంలో దుప్పటి గాని దోమతెరలు గాని వాడాలని కోరారు. దోమల నియంత్రణకు చర్యలను చేపట్టాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి డెంగ్యూ వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని, పంచాయితీ సిబ్బందిని ఎంపిడివో కొరారు. ఈ కార్యక్రమంలో వెల్నెస్ సెంటర్ డాక్టర్, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**
ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ కాళోజీ నారాయణరావు 109వ జయంతి వేడుకలు శనివారం నేలకొండపల్లి నందు శ్రీగౌతమబుద్ద చక్రవర్తి సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్రపటంకు బిఆర్ఎస్ కేవి జిల్లా మాజీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు, శ్రీగౌతమబుద్ద చక్రవర్తి సొసైటీ అధ్యక్షుడు కట్టెకోల వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యెలిగేటి గిరి, మువ్వా నర్సింహరావు, ఎస్‌కే.కరీం, వెగ్గళం విశ్వేశ్వరరావు, సురేందర్, గడ్డం రవి, మహేష్, కుమ్మరికుంట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి రిలే దీక్షలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**
ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శనివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఈ రిలేనిరాహారదీక్షలను ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ యాతాకుల రాజన్న ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, పొట్టపింజర బాలస్వామి, తోళ్ళ వెంకన్న, పగిడిపల్లి బాబు, కుక్కల రవీందర్, వంగూరి వెంకన్న, వడ్లమూడి హనుమంతు, గుండెపొంగు శ్రీకాంత్, మాదాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**
శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీవేణుగోపాలస్వామి ఉత్సవ దేవతామూర్తులు గ్రామంలో ఉట్లుకొట్టే కార్యక్రమం ఊరేగింపు నిర్వహించారు. తొలుత శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం వద్ద ఉట్లుకొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఈవో పి.నారాయణాచార్యులు, ఆలయ అర్చకుడు ముడుంబై రామానుజాచార్యులు, శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం మాజీ చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, యాదవ సంఘం పెద్దలు కుర్రి శ్రీనివాసరావు, మెట్టెల నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ప్రజాకవి కాళోజీ చిరస్మరణీయుడు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రాంత ప్రజల సమస్యల పై నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిరస్మరణీయుడు అని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రి కళాశాల ఇంచార్జ్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు వెల్లడించారు. నిజాం నిరంకుశ పాలన పై కలం ఎక్కుపెట్టి పోరాడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని ఆయన చెప్పారు. శనివారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ కాళోజీ నారాయణరావు చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి కాళోజీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. విద్యార్ధి దశ నుంచే కాళోజీ అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని ఆయన చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో కాళోజీ పాత్ర మరువలేనిదని ఆయన చెప్పారు. తెలంగాణ యాసను తన శ్వాసగా జీవించిన ప్రజాకవి కాళోజీ అని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో తెలుగు విభాగం అధిపతి ఆర్.కోటమ్మ, అధ్యాపకులు సిహెచ్ శ్రీనివాస్, మాధవి, జానకిరామారావు, డాక్టర్ బి.నాగేశ్వరరావు, కవిత, కోటేశ్వరరావు, వాణి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల రాస్తారోకో



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఏపిలో అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ టిటిడిపి నాయకులు, కార్యకర్తలు శనివారం పిఎస్సార్ సెంటర్ నందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. నారా చంద్రబాబునాయకుడును అరెస్ట్ చేయడం అన్యాయం అంటూ ఆంధోళన వ్యక్తం చేస్తూ నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కొండబాల కరుణాకర్, నేలకొండపల్లి మండల టిడిపి కన్వీనర్ ఆరెకట్ల కొండలరావు, టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు, మండల టిడిపి నాయకులు నల్లమాసు మల్లయ్య, గోగినేని వెంకట సీతారామారావు, పావులూరి వెంకటేశ్వరరావు, తాటికొండ నాగేశ్వరరావు, కొణదల సుగుణమ్మ, అక్కినేని నాగేశ్వరరావు, వడ్డే యుగంధర్, తీగ వెంకటేశ్వర్లు, రావెళ్ళ వెంకటేశ్వరరావు, నూతక్కి ప్రసాదు, గుండు శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు రిలే నిరిహారదీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుల శిభిరంను వారు సందర్శించి సంఘీభావం తెలిపారు.

## కొత్తకు 'అమరవాది' పరామర్శ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహసభ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొత్త జనార్ధనరావు సతీవియోగంకు గురైనారు. ఈ సమాచారం తెలుసుకున్న తెలంగాణ ఆర్యవైశ్య మహసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ శనివారం నేలకొండపల్లికి వచ్చి సతీవియోగంకు గురైన జనార్ధనరావును పరామర్శించారు. మృతురాలు కొత్త సుశీల చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహసభ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్, గెల్లా జగన్‌మోహన్‌రావు, గోళ్ళ రాధాకృష్ణ, చారుగుండ్ల వెంకటలక్ష్మీనర్సింహరావు, వనమా కిరణ్‌కువ ార్, మిట్టపల్లి రవి, కొత్త రమేష్ నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# మణుగూరులో మంత్రి పువ్వాడ విస్తృత పర్యటన

**-రూ.30 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంస్థాపనలు**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:**
మణుగూరు మండలంలో శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విస్తృతంగా పర్యటించి రూ. 30 కోట్ల అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. తొలుత మణుగూరు మండలం హనుమాన్ టెంపుల్ సమీపంలోని రథంగుట్ట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ పార్కును ప్రారంభించి అక్కడ మొక్కలు నాటారు. మణుగూరు ఆర్టీసీ డిపోవద్ద ఎస్డీఎఫ్ నిధులు రూ.5 కోట్లతో నిర్మించనున్న నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మణుగూరు మున్సిపాలిటీలో ఎస్డీఎఫ్ నిధులు రూ. 25 కోట్లతో నిర్మిచనున్న నూతన మున్సిపాలిటీ భవన్, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, జిల్లా ఎస్పీ వినిత్.జీ, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, సీసీఎఫ్ భీమా నాయక్, డీఎఫ్‌వో కృష్ణగౌడ్, మణుగూరుఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోహిఉద్దీన్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, ఆర్డీవో మంగీలాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎఫ్ఆర్వో ద్వాలియా, ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి, తహసీల్దార్ రాఘవరెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఉమామవేశ్వరరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, మణుగూరు మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, మున్సిపల్,ఫారెస్టు, ఆర్టీసీ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.



## కస్తూర్భా పాఠశాలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ, ప్రభుత్వ విప్ రేగా

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండలంలో ఆర్ఎంఎస్ఏ నిధులతో సుమారు రూ.2.7కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను శనివారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావులు ప్రారంభించారు. అనంతరం బూర్గంపహాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో డీఎంఎఫ్‌టీ నిధులతో సుమారు రూ.2.7కోట్లు అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన భవనం, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, జిల్లా ఎస్పీ వినీత్, జిల్లా ఉన్నతాధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడని సత్కరించిన నాయకులు



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
జిల్లాలోని శనివారం మంత్రి పువ్వాడ అజయ్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విఫ్ రేగాతో కలిసి శంకుస్థా పనలు చేసి, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ క్రమంలో బూర్గంపహాడ్ మండల పర్యటనలో భాగంగా శనివారం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ని జెడ్పీటీసీ క్యాంప్ కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన బూర్గ ంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోకల సతీష్, గంగ రాజు యాదవ్, భద్రాద్రి జిల్లా సీనియర్ క్రికెటర్ మందా ప్రసాద్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి సన్మానం

**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో గత ఐదు సంవత్సరాలుగా సేవలు అందించి బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందిని శనివారం సన్మానించారు. అప్పారావు ఏఎస్ఐ, శంకర్ హెచ్‌సీలు ఐదు సంవత్సరాలుగా భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు మంచి సేవలు అందించి ట్రాన్స్‌ఫర్ అయి బూర్గంపహాడ్, భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా భద్రాచలం పోలీసులు సన్మానించారు. వీరి స్థానంలో బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ నుండి నరసింహారావు ఏఎస్ఐ, టేకులపల్లి పోలీస్ స్టేషన్ నుండి సూర్య ఏఎస్ఐ రిపోర్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐలు మధుప్రసాద్, పీవీఎన్ రావు, విజయలక్ష్మిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పందెల స్థావరంపై పోలీసుల దాడి

**-పోలీసుల అదుపులో ఐదుగురు వ్యక్తులు, 10 మోటారు సైకిళ్లు, ఒక కారు స్వాధీనం**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
దుమ్ముగూడెం మండల పరిధిలోని డబ్బనూతుల కొత్తూరు గ్రామ శివారులో కోడిపందెల స్థావరంపై దుమ్ముగూడెం పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరికొంత మంది పోలీసులను చూసి పారారు అయ్యారు. దుమ్ముగూడెం ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడుల్లో 10 మోటారు సైకిళ్ళు, ఒక కారు, రూ.2వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్లు కృష్ణరావు, రమేష్, పీసీలు శంకర్, నరేష్, రాజేష్, పృధ్వీ, పలువురు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 19లోపు ఓటు నమోదు, తొలగింపునకు దరఖాస్తు చేసుకోవాలి



**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:**
ఈ నెల 19లోపు అన్ని పోలింగ్ స్టేషన్లలో ఓటునమోదు, తొలగింపు, బదిలీ, సవరణల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రయాంక అలా అన్నారు. ఆమె శనివారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ వినిత్.జి తోకలిసి 110-పినపాక(ఎస్టీ) నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్, ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వసతిసౌకర్యాలు ముఖ్యంగా కరెంటు, మంచినీరు, దివ్యాంగుల కొరకు ర్యాంపు ఏర్పాట్లతో పాటు అన్ని సౌకర్యాలు ఉన్నది లేనిది పరిశీలించి నివేధికలు అందజేయాలన్నారు. ఈ నెల 19లోపు తప్పనిసరిగా అర్హులైన ప్రతిఒక్కరికి ఓటరునమోదు, తొలగింపు, బదిలీ, సవరణల కొరకు ధరఖాస్తు చేసుకునే విధంగా సంబంధిత బీఎల్‌వోలు చూడాలని, ఆక్షెపముల ను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, ఏఈఆర్‌వో, తహశీల్దార్ రాఘవరెడ్డి, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద కఠిన ఆంక్షలు

**-నో డిజే, నో డ్యాన్స్**

**-నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**



**భద్రాచలం ప్రభాతవార్త:**
18వ తారీఖు నుండి జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు భద్రాచలం పోలీసులు కఠిన ఆంక్షలు విధించినట్లు తెలుస్తుంది. ఏఎస్పీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కార్యాలయంలో జరిగిన గణేష్ మండపల నిర్వహకుల సమావేశంలో పోలీసు అధికారులతో పాటు భద్రాచలం పట్టణానికి చెందిన గణేష్ మండపాల నిర్వహణ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఏఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ.. భద్రాచలంలో జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు అధ్యాత్మికతను సంతరించుకుంటూ భక్తి పూర్వకంగా శాంతియుత వాతావరణంలో జరగాలని కోరారు. అంతేకాకుండా భద్రాచలం వ్యాప్తంగా సుమారు 100 నుండి 120 మండపాలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం ఉందని, ఇంత భారీ స్థాయిలో జరిగే ఉత్సవాలకు ఆనవాయితీగా వస్తున్న నిబంధనలకు తోడు శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకొని మరిన్ని కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేశారు. అందులో ముఖ్యంగా గణేష్ మండపం వద్ద మైక్ కొరకు అనుమతి తీసుకోవాలని, అది కూడా రాత్రి 9 గంటల వరకు ఉపయోగించాలని, తర్వాత ఉపయోగించకూడదని తెలిపారు. అదేవిధంగా గణేష్ మండపాల వద్ద ఉండే కమిటీ సభ్యులు మద్యం సేవించరాదని, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనుమానస్పదమైన సంఘటనలు కానీ కనిపించిన తక్షణమే పోలీసు శాఖకు సమాచారం అందించాలని, మండపాలకు ఉపయోగించే విద్యుత్ తీగలు సురక్షితమైనవి వాడాలని, వాటి మీద పర్యవేక్షణ ఉండాలని, చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత వహించాలని తెలిపారు. మండపం వద్ద ఫైర్ నిబంధనలు పాటించాలని, అనుకొని సంఘటన జరిగితే ఎదుర్కొవడానికి ముందుగానే 5 బకెట్‌ల ఇసుక, 5 బకెట్ల నీరు సిద్ధంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. నవరాత్రులు ముగింపు సందర్భంగా గణేష్ ఊరేగింపులో ఎటువంటి డిజేలు కానీ, అశ్లీల నృత్యాలు గానీ అనుమతించమని, అట్టు కాదని ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కమిటీ సభ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

ర్యాలీ సందర్భంగా కమిటీ సభ్యులు, పాల్గొనే వ్యక్తులు ఎట్టి పరిస్థితులలో మద్యం సేవించరాదని, భక్తి భావంతో మెలగాలని, దేవుడి కార్యక్రమాన్ని సజావుగా సగేలా చూడాలన్నారు. భద్రాచలం పట్టణంలో ఏ గణేష్ విగ్రహం అయిన కాలేజీ గ్రౌండ్ దాటిన తరువాత కేవలం గణేషుని విగ్రహం ఉన్న వాహనం మాత్రమే గోదావరి ఒడ్డుకు అనుమతి ఉంటుదని అన్నారు. పోలీసు వారి సూచనలు ఖచ్చితంగా పాటించాలని, అట్టు పాటించని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని సమావేశానికి హాజరైన గణేష్ ఉత్సవ కమిటీలకు సూచించారు.

ఈ సమావేశంలో పట్టణ సీఐ నాగరాజు, ట్రాఫిక్ ఏఎస్ఐ శ్రీనివాస్, పట్టణ ఎస్ఐలు మధు ప్రసాద్, పీవీఎన్‌రావు, విజయలక్ష్మీ, సిబ్బంది, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దేవిప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.